ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152
షణ్ముఖ
SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

PL.NO.IR/RNP/SV/26/2026
సంపుటి : 03 సంచిక : 194
గురువారం 23 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## తమ్మినేని సీతారాంపై సమగ్ర విచారణకు ఆదేశించాం

### స్పీకర్‌గా ఉన్నప్పుడు నీతులు చెప్పిన తమ్మినేని దారుణాలకు ఒడిగట్టాడన్న అచ్చెన్నాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)

వైసీపీ నేత, అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూ భాగోతాలపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన... స్పీకర్‌గా ఉన్నప్పుడు నీతులు చెప్పిన తమ్మినేని ఇలాంటి దారుణాలకు ఒడిగట్టడం దారుణమన్నారు. బతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు చిత్రీకరించి సాక్ష్యాలు తారుమారు చేసేందుకు ప్రయత్నించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా పరువు తీసిన వారిని ధర్మాన వంటి నేతలు వెళ్లి పరామర్శించడం, జగన్ వారిని సమర్థించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపులు తమ సంస్కృతి కాదని, తప్పు చేసిన ఎవరినైనా కూటమి ప్రభుత్వం చట్టప్రకారం శిక్షించి తీరుతుందని స్పష్టం చేశారు.గతంలో వ్యవసాయ ▶2లో

## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు..

## ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్



### యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్న రక్షణ మంత్రి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 22)

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశ రాజధానిలో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థులు, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం సాధనంగా ఉపయోగించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ▶2లో

# మంగళగిరి ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చారు..



## భారీగా అభివృద్ధి చేస్తా

మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో పేదలకు శాశ్వత పట్టాల పంపిణీ

ప్రజలిచ్చిన భారీ మెజారిటీతోనే అభివృద్ధి పనులు వేగవంతం చేశానన్న లోకేశ్

మంగళగిరిని మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్న మంత్రి

రూ.1800 కోట్లతో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

కేంద్ర నిధులతో ఎంపీ పెమ్మసాని సహకారంతో అభివృద్ధి పనులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)

మంగళగిరి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని, రాష్ట్రమంతా ఈ నియోజకవర్గం వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన బుధవారం మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది లబ్ధిదారులకు శాశ్వత ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**భారీ మెజారిటీతోనే భారీ అభివృద్ధి :** ఈ ఎన్నికల్లో ప్రజలు తనకు 91 వేల ఓట్ల భారీ మెజారిటీ కట్టబెట్టారని, ఆ విజయమే తనకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసేందుకు కొండంత బలాన్ని ఇస్తోందని లోకేశ్ అన్నారు.




## ఏపీలో తల్లికి వందనం నిధుల విడుదల..

- పిల్లలే మన ఆస్తి అన్న నారా లోకేశ్
- రాష్ట్ర వ్యాప్తంగా 42.70 లక్షల మంది తల్లులకు లబ్ధి
- రూ. 10,120.78 కోట్లను జమ చేయనున్న ప్రభుత్వం
- పిల్లల చదువులు కుటుంబానికి తరగని ఆస్తి అన్న లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'తల్లికి వందనం' పథకం నిధుల విడుదలయ్యాయి. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 42.70 లక్షల మంది అర్హులైన తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లను ప్రభుత్వం జమ చేస్తోంది. ప్రతి విద్యార్థి తల్లికి రూ.13,000 చొప్పున అందుతున్న ఈ నిధుల జమ ప్రక్రియ ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఈ ఆర్థిక సాయాన్ని అందజేయడం వల్ల విద్యార్థుల చదువులకు ఎటువంటి అవాంతరాలు ఎదురుకావని అన్నారు. పిల్లలే మన అసలైన సంపదని, ▶2లో

## 'అమ్మఒడి'తో జగన్ వెన్నుపోటు.. 'తల్లికి వందనం'తో వెలుగులు

తల్లికి వందనం పథకం కింద
రెండో ఏడాది నిధులు విడుదల
67.47 లక్షల మంది విద్యార్థులకు
రూ.10,120 కోట్లు జమ చేశామన్న కాలవ
ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఈ పథకం వర్తిస్తుందని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)

బడుగు, బలహీన వర్గాల పిల్లల ఉన్నత చదువులకు భరోసా ఇస్తూ, కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం రెండో ఏడాది నిధులను విజయవంతంగా జమ చేసిందని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈరోజు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 67.47 లక్షల మంది విద్యార్థుల చదువుల కోసం రూ.10,120 కోట్లను నేరుగా 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవినీతికి తావులేకుండా ఈ ప్రక్రియ పూర్తిచేశామన్నారు.

**ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా వర్తింపు**

గత ప్రభుత్వంలో ఒక ఇంట్లో ఒక్కరికి మాత్రమే పథకం వర్తించేదని, దానివల్ల ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న నిరుపేద కుటుంబాలు ఇబ్బంది పడ్డాయని కాలవ శ్రీనివాసులు గుర్తుచేశారు. ▶2లో

## భవిష్యత్తు నేరాలకు తగ్గట్టుగా పోలీసింగ్ ప్రారంభమైన 'ఫ్యూచర్ రెడీ ఏపీ పోలీస్- రిట్రీట్'



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)

నేరాలకు భౌగోళిక సరిహద్దులే ఉండవు. విదేశాల్లో ఉన్న నేరగాడు అనంతపురంలోని ఓ రైతును మోసం చేయగలడు. ఒక ఆటోమేటెడ్ కోడింగ్ ద్వారా తెల్లారేలోపే 10వేలకు పైగా దోపిడీలు చేయగలడు. వీటిని ఎదుర్కోవాలంటే ఎలాంటి వ్యవస్థలను సిద్ధం చేయాలి? గగనతలంలో వెయ్యి అడుగుల కంటే తక్కువ ఎత్తులో ఎయిర్ ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. ▶2లో

## ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ.. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

### ఢిల్లీలో ప్రధానితో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఆగస్ట్ 1వ తేదీన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది.ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ అయ్యారు.



ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ▶2లో

## 22ఏ భూముల నిబంధనలపై కొత్త జీవో: మంత్రి అనగాని సత్యప్రసాద్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)

నిషేధిత జాబితా (22ఏ) నుంచి భూములను తొలగించే నిబంధనలను సరళీకృతం చేస్తూ నేడు కొత్త జీవో తీసుకొస్తున్నామని ఏపీ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆ జాబితాలో భూములు నమోదు చేసే నిబంధనలను కఠినతరం చేసినట్లు చెప్పారు. ఇకపై 22ఏ నిర్వహణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ పరిధిలో ఉంటుం దని చెప్పారు. గ్రామ కంఠం, పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చకూడదన్నారు. వ్యవసాయ భూములకు వెబ్‌ల్యాండ్ 2.0 ప్రామాణికంగా ఉంటుందని.. ఏవిధమైన మాన్యువల్ ఎంట్రీలు ఉండవని స్పష్టం చేశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనగాని మాట్లాడారు. "18.06.1954 కంటే ముందు అసైన్ చేసిన అన్ని భూములు నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగిస్తున్నాం. కొత్త ఉత్తర్వులు జారీ అయిన 90రోజులలోపు సాఫ్ట్‌వేర్‌లో మార్పులను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ (ఐజీఆర్ఎస్), సీసీఎల్ఏ ▶2లో

## రాష్ట్రానికి బడ్జెట్ కొరత ఉన్నా.. మంగళగిరిలో అభివృద్ధి ఆగట్లేదు: లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 22)

రాష్ట్రానికి బడ్జెట్ కొరత ఉన్నా మంగళగిరిలో అభివృద్ధి ఆగట్లేదని మంత్రి నారా లోకేశ్ (ఋతీఝ రాశీనివంష్ట) అన్నారు. ప్రభుత్వ నిధులతో ఇబ్బంది ఉంటే సీఎస్ఆర్ నిధులు, వివిధ ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఎక్కడా ▶2లో

## సౌదీ అరేబియాతో అమెరికా చారిత్రక అణు ఒప్పందం.. ట్రంప్ ఆమోదముద్ర!

### సౌదీతో 30 ఏళ్ల పౌర అణు ఒప్పందం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 22)

పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సౌదీ అరేబియాతో అత్యంత ప్రాధాన్యమున్న 30 ఏళ్ల పౌర అణు ఒప్పందానికి ▶2లో

## మొదటిపేజీ తరువాయి

# మంగళగిరి ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చారు..

"మీరిచ్చిన ఈ అఖండ విజయం వల్లే నేను కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి నిధులు తీసుకురాగలుగుతున్నా. మంగళగిరి ప్రజలే నా కుటుంబం. ఇక్కడ నాకు సొంత అక్కాచెల్లెళ్లు లేకపోయినా, మీ అందరినీ చూస్తుంటే నా సొంతవారిని చూసినట్లే ఉంటుంది" అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు.

**ఓటమి నేర్పిన పాఠం.. ప్రజల మనసు గెలిచా**

2019 ఎన్నికల నాటి అనుభవాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "అప్పుడు ఇంటి పట్టాల రెగ్యులరైజేషన్‌పై హామీ ఇవ్వమని అడిగారు. కానీ, పూర్తి అవగాహన లేకుండా హామీ ఇవ్వడం సరికాదని చెప్పడంతో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఆ ఓటమి నాలో కసి పెంచింది. అప్పటి నుంచి ఐదేళ్ల పాటు అహర్నిశలు శ్రమించి మంగళగిరి ప్రజల మనసు గెలుచుకున్నా" అని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సొంత నిధులతో ఎన్టీఆర్ సంజీవని క్లినిక్‌లు, తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, పేదల ఇళ్లలో శుభకార్యాలకు సాయం, అంత్యక్రియలకు ఆర్థిక సాయం వంటి 29 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని వివరించారు.

**మోడల్ నియోజకవర్గమే లక్ష్యం**

మంగళగిరిని దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. నియోజకవర్గంలోని భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రూ.1800 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కేంద్రం నుంచి ఛాలెంజ్ ఫండ్, రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ నిధులతో ఈ పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. దీంతో పాటు వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, పార్కులు, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి, మూసేసిన అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభం, పైప్‌లైన్ గ్యాస్ వంటి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. నిడమర్రు స్కూలులో సీటు కోసం ఒక తల్లి తనతో వాదించడం ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల ప్రయాణం**

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తోందని లోకేశ్ అన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద అర్హులైన తల్లుల ఖాతాల్లో నేటి నుంచి నిధులు జమ చేస్తున్నామని, 4 వేల రూపాయల పింఛను, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి హామీలను దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి పనిచేయడం వల్లే కేంద్రం నుంచి నిధులు సులభంగా వస్తున్నాయని, నిడమర్రు రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను 12 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు నందం అబద్ధయ్య, పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తమ్మినేని సీతారాంపై సమగ్ర విచారణకు ఆదేశించాం

రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన జగన్, ఇప్పుడు వైసీపీ కార్యకర్తలకు రైతు కండువాలు వేసి ఉత్తుత్తి సమావేశాలు నిర్వహిస్తున్నారని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. పొగాకు, ఆక్వా రైతుల సమస్యలు తమ ప్రభుత్వం దృష్టికి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే స్పందించి కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. కేంద్ర మంత్రులు కూడా నేరుగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారన్నారు. ఢిల్లీ స్థాయిలో ఈ చర్చలు ఫలవంతం కావడంతో, ఆ క్రెడిట్ ఎక్కడ చంద్రబాబుకు దక్కుతుందోనన్న భయంతోనే జగన్ సరికొత్త రాజకీయ నాటకాలకు తెరలేపారని మంత్రి విమర్శించారు. ప్రభుత్వం రైతుల ప్రతి సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

# విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు.. ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్

ఉందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. విద్యార్థుల ప్రతి ఆందోళనను విని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రతిపక్ష నేతలు సృష్టిస్తున్న ఆగ్రహ వాతావరణం ప్రజలను, ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే విఫలయత్నమేనని విమర్శించారు.నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం మొదటి నుంచే సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని, వీధుల్లో కాకుండా సభలోనే ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. పార్లమెంట్ సజావుగా నడిచేలా ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు.

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్, విద్యార్థుల ఆందోళనలపై చర్చ చేపట్టాలంటూ ఇండియా కూటమి సభ్యులు పార్లమెంట్ ఉభయసభల్లో నిరసన వ్యక్తం చేశారు. దీంతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడగా, రాజ్యసభ కూడా అంతరాయానికి గురైంది. అయితే ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మరోసారి స్పష్టం చేశారు.

# ఏపీలో తల్లికి వందనం నిధుల విడుదల..

వారి చదువులే కుటుంబానికి తరగని ఆస్తి అని వ్యాఖ్యానించారు. గతంలో ఉన్న ఆంక్షలను తొలగించి, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఈ పథకం ఫలాలను వేర్వేరుగా వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం చేస్తున్న దాదాపు 67.47 లక్షల మంది విద్యార్థులకు దీనివల్ల ప్రయోజనం కలుగుతోందని వివరిస్తూ, పిల్లల చదువు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి తల్లికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# 'అమ్మఒడి'తో జగన్ వెన్నుపోటు.. 'తల్లికి వందనం'తో వెలుగులు

కానీ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మనసుతో అదనంగా 17,000 మంది అంగన్‌వాడీల పిల్లలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేశారని తెలిపారు. **జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు :** గత వైసీపీ ప్రభుత్వంపై కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2019 ఎన్నికల సమయంలో ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారని ఆరోపించారు. కేవలం 42 లక్షల మందికే పథకాన్ని పరిమితం చేసి, దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో కేవలం నాలుగుసార్లు మాత్రమే నిధులు ఇచ్చారని, అప్పట్లో బటన్లు నొక్కడం తప్ప లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ కాలేదని విమర్శించారు.

**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే అధిక ప్రయోజనం :** ఈ పథకం ద్వారా అత్యధికంగా లబ్ధి పొందుతున్నది బడుగు, బలహీన వర్గాల వారేనని కాలవ గణాంకాలతో సహా వివరించారు. లబ్ధిదారులలో 34.89 లక్షల మంది బీసీ విద్యార్థులు, 13.85 లక్షల మంది ఎస్సీలు, 5,010 మంది ఎస్టీలు, 78,928 మంది మైనార్టీ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా, తమ పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు అందాయని తల్లులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపుతున్న సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లకు పేద కుటుంబాల తరఫున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# భవిష్యత్తు నేరాలకు తగ్గట్టుగా పోలీసింగ్ ప్రారంభమైన 'ఫ్యూచర్ రెడీ ఏపీ పోలీస్- రిట్రీట్'

జాతీయరహదారి-16పై ప్రస్తుతమున్న వాహనాల రద్దీకి మించిపోతుంది. అది ఎవరి పరిధిలోకి వస్తుంది? ఎవరు గస్తీ కాయాలి? డ్రోన్ దాడులు జరగకుండా ఎవరు కాపాడాలి?

అత్యంత ప్రమాదకరమైన దాడి మన దేశ మౌలిక సదుపాయాలపై జరగకపోవచ్చు. దానికి బదులు డీప్‌ఫేక్‌లు, కల్పిత దృశ్యాలతో ప్రజల మనసులు, మన ఎన్నికలతో పాటు ఒకరిపై ఒకరికి ఉన్న నమ్మకంపై దాడిచేయొచ్చు. వాటిని ఎలా ఎదుర్కోవాలి?

మారిపోతున్న నేరాల స్వభావం, ఎదుర్కోవడంలో తలెత్తుతున్న సవాళ్లు, వాటిని అధిగమించేందుకు సాంకేతికపరంగా, సంస్థాగతంగా తేవాల్సిన సంస్కరణలపై చర్చించేందుకు 'ఫ్యూచర్ రెడీ ఏపీ పోలీస్-రిట్రీట్' పేరిట రాష్ట్ర క్యాడర్‌కు చెందిన ఐపీఎస్‌లంతా మేధోమథనం చేపట్టారు. విజయవాడలోని డా.బీఆర్ అంబేద్కర్ కళావేదికలో 3 రోజులపాటు జరిగే ఈ సదస్సును హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం ప్రారంభించారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాబోయే 20 ఏళ్లలో ఎలాంటి నేరాలు సంభవిస్తాయి? దానికోసం పోలీసు వ్యవస్థను ఎలా తీర్చిదిద్దాలి? అనే అంశాలపై చర్చించారు. ఏఎస్పీ స్థాయి నుంచి డీజీ స్థాయి వరకూ రాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారులంతా ఇందులో పాల్గొన్నారు.

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ.. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

అత్యంత కీలకమని, దీని ప్రారంభోత్సవానికి తప్పక రావాలని వారు ప్రధానిని కోరారు.మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నలుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, రాజమండ్రి కమిషనర్ రాహుల్ మీనా, గుంటూరు కమిషనర్ మయూర్ అశోక్‌లు ప్రజా అవసరాలు, పారిశుద్ధ్య వ్యవహారాలు పర్యవేక్షిస్తారు. వీరికి సహకారం అందించేందుకు మరో 26 మంది నాన్-క్యాడర్ అధికారులను కూడా నియమించారు. వీరంతా విజయనగరం జిల్లా కలెక్టర్‌కు రిపోర్ట్ చేస్తూ ఏర్పాట్లను సమన్వయం చేయనున్నారు.విజయనగరం జిల్లాలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్న ఈ 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ఉత్తరాంధ్ర ప్రాంతానికి మణిహారంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం ఏర్పాటు తర్వాత ఆ ప్రాంతంలో వచ్చిన అభివృద్ధి తరహాలోనే భోగాపురం పరిసరాలు కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వేలాదిగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# 22ఏ భూముల నిబంధనలపై కొత్త జీవో: మంత్రి అనగాని సత్యప్రసాద్

(చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) పూర్తిచేయాలి. తన భూమి ప్రభుత్వ భూమి కాదని నిరూపించుకోవాల్సిన బాధ్యత పౌరులు, భూ యజమానులపై ఉండదు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. ఏ కారణంగానైనా భూ యజమాని హక్కులకు భంగం కలిగితే దానికి సంబంధిత అధికారినే బాధ్యుడిగా భావించి తదుపరి చర్యలు తీసుకుంటాం. 22ఏ జాబితాలో పెట్టాలని ప్రతిపాదించిన ప్రతి ఫైల్‌కు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా పబ్లిక్ ఇన్‌క్లూజన్ రిజిస్టర్‌ను ఐజీఆర్ఎస్ నిర్వహిస్తుంది. ఏదైనా భూమి అన్యాక్రాంతం కాబోతోందనే సమాచారంతో ఎమర్జెన్సీగా 22ఏ జాబితాలో పెట్టాలంటే 60 రోజుల్లోపే ఆ ప్రక్రియను పూర్తిచేయాలి. ఆలోపు సంబంధిత పౌరుడికి 30 రోజుల గడువుతో నోటీసు ఇవ్వాలి. 60 రోజుల్లో ఎమర్జెన్సీ కేటగిరీ కింద 22ఏ జాబితాలో చేర్చకపోతే ఆ భూమి పట్టా భూమిగానే ఉంటుంది" అని అనగాని సత్యప్రసాద్ వివరించారు.

# రాష్టానికి బడ్జెట్ కొరత ఉన్నా.. మంగళగిరిలో అభివృద్ధి ఆగట్లేదు: లోకేశ్

ఎలాంటి ఆరోపణలు లేకుండా పారదర్శకంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేపట్టామని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో రెండవ రోజు పేదలకు పట్టాల పంపిణీ చేపట్టారు. 'మన ఇల్లు.. మన లోకేశ్' పేరిట కార్యక్రమం నిర్వహించారు.రెండు రోజుల్లో 3,000 మందికి పట్టాల పంపిణీ చేశారు. ప్రజలు కొండవాలు ప్రాంతాలు, అటవీ భూములు, దేవాలయ భూముల్లో ఇల్లు నిర్మించుకొని దశాబ్దాలుగా నివసిస్తున్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు, పసుపు కుంకుమలతో పట్టాలు పంపిణీ చేశారు. దేశం మొత్తం నిడమర్రు పాఠశాల గురించి మాట్లాడుకోవడం గర్వంగా ఉందని ఈ సందర్భంగా లోకేశ్ అన్నారు. ఇంటి పట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజీ, 100పడకల ఆసుపత్రి, నీటి సమస్య ఇలా అన్నింటికీ రెండేళ్లలోనే పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. మంగళగిరి ప్రజలు ఓడించారనే కసితో ఇంకా బాగా పనిచేశానన్నారు. ప్రతిపక్షంలో ఉండగా 29 సంక్షేమ పథకాలు సొంత నిధులతో అమలు చేసి, అధికారం ఇస్తే ఇంకెలా చేస్తానోనని భరోసా కల్పించానని లోకేశ్ చెప్పారు.

# సౌదీ అరేబియాతో అమెరికా చారిత్రక అణు ఒప్పందం.. ట్రంప్ ఆమోదముద్ర!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ చారిత్రక ఒప్పందం ద్వారా సౌదీ అరేబియా భూభాగంలోనే యూరేనియం శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుంది. వాషింగ్టన్, రియాద్ సంయుక్తంగా నిర్వహించే అధ్యయనంలో సాధ్యమేనని తేలితే, అమెరికన్ కంపెనీలు ఈ శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తాయి. తద్వారా విదేశీ పోటీదారులను పక్కనపెట్టి, సౌదీ అణు మౌలిక సదుపాయాల నిర్మాణంలో అమెరికా సంస్థలు పదిలమైన స్థానాన్ని దక్కించుకోవడమే కాకుండా వేల కోట్ల డాలర్ల వ్యాపార ఒప్పందాలను పొందుతాయి.

పౌర అణు రియాక్టర్లకు ఇంధనాన్ని అందించే యూరేనియం శుద్ధి సాంకేతికతను అధిక స్థాయికి తీసుకెళ్తే అణ్వాయుధాల తయారీకి కూడా ఉపయోగపడుతుంది. అయితే, అమెరికా ప్రత్యక్ష భాగస్వామ్యం వల్ల సౌదీ అణు రంగంపై తమకు పూర్తి పర్యవేక్షణ ఉంటుందని, సైనిక అవసరాలకు మళ్లకుండా అడ్డుకోవచ్చని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఏప్రిల్ 2025 పర్యటనలో ప్రాథమిక చర్చలు జరిపిన యుఎస్ ఇంధనశాఖ మంత్రి క్రిస్ రైట్, సౌదీ ఇంధన మంత్రి ప్రిన్స్ అబ్దుల్ అజీజ్ బిన్ సల్మాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేయనున్నారు. చమురుపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, విద్యుత్ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్న సౌదీ ప్రయత్నాలకు ఇది దోహదపడనుంది. అయితే, ఈ ఒప్పందాన్ని సమీక్ష కోసం త్వరలోనే యుఎస్ కాంగ్రెస్‌కు పంపనుండటంతో, పశ్చిమాసియాలో అణు పరిజ్ఞానం విస్తరణపై ఎంపీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశముంది.

# నియోజకవర్గంలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశానికి విశేష స్పందన






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 22)

కనిగిరి నియోజకవర్గంలో కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి విశేష స్పందన లభించింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. సివిఏపి యూనిట్ ద్వారా ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే "ప్రజా నాయకుడు-అర్జీల పరిష్కారం" కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు "గ్రామ సమస్యల పరిష్కార పుస్తకం" సిద్ధం చేసి, ప్రతి గ్రామంలోని సమస్యలను నమోదు చేసి, ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం, విద్యా సంస్కరణలు, విద్యార్థుల అభివృద్ధి కోసం గౌరవ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేస్తున్న కృషిని సమావేశంలో వివరించారు. అలాగే "రెండేళ్ల నమ్మకం-పాలన, అభివృద్ధి" కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, అలాగే కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి చేరవేసి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం అనే మూడు లక్ష్యాలతో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# పొగాకు రైతుల ధర్నాకు మద్దతు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ఆఫీస్ వద్ద బుధవారం నిర్వహించిన ధర్నాకు నవ్యాంధ్ర ప్రదేశ్ ముస్లిం మైనారిటీస్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు ఎస్‌కె మహబూబ్ బాషా (బాబు) హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించి, రైతులకు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి, తగిన చర్యలు తీసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# పేకాట శిబిరం పై దాడి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 22)

మండలంలోని విప్పగుంట ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను బుధవారం పోలీసులు అదుపులో తీసుకున్నారు. స్థానికులు సమాచారం ఇవ్వటంతో పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.3150 నగదు, నాలుగు ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# బదిలీ పై వెళుతున్న సుజాతకు ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 22)

స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం డిడిఓ డాక్టర్ పి సుజాతకు ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పనిచేసి మార్కాపురం జిల్లాకు డిడివో గా బాధ్యతలు చేపట్టిన సుజాతకు మండలంలోని నాయకులు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, మన్యం రమణయ్య, మండవ మురళీమోహన్, వడ్డే మాల్యాద్రి, ఉన్నం కొండలరావు, పల్లపోతు రమేష్ బాబు, అనుమోలు సుధాకర్ బాబు, తానికొండ మహేంద్ర, రమణారెడ్డి, ఉన్నం శ్రీనివాసరావు, గెట్టబోయిన మల్లికార్జున రావు, డి మధుసూదన్ రావు, ఎర్ర నరేంద్ర కుమార్, చల్లా శ్రీనివాసరావు, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, తాసిల్దార్ వి పుల్లారావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
23.07.26 గురువారం


## 'క్రాప్ లైఫ్ ఇండియా' సేవలు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 22)

వ్యవసాయంలో ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ విధానాలను అవలంబించడంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ' క్రాప్ లైఫ్ ఇండియా ' స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. ఢిల్లీకి చెందిన ఆ సంస్థ ప్రతినిధులు వరుణ్ వశిష్ట్, ఆశిష్ తివారీ గతవారం వలేటివారి పాలెం మండలం సమీరపాలెం గ్రామంలో 'పల్లెనిద్ర' కార్యక్రమం లో జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సంస్థ తరఫున (తరువాయి 4లో...)

## రీ సర్వేను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 22)

జిల్లాలో రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మార్కాపురం కలెక్టరేట్లో తహసిల్దార్లు, మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ కల్లా సర్వే డేటా ను తహసీల్దార్‌ల లాగిన్‌లలో పూర్తి చేయాలన్నారు. ఇంకా సర్వే పూర్తికాని గ్రామాల్లో నిర్లక్ష్యం చేయకుండా ఇచ్చిన గడువు లోపు రెవెన్యూ సిబ్బంది (తరువాయి 4లో...)

# పొగాకు రైతుల గురించి పులివెందుల ఎమ్మెల్యే జగన్ మాట్లాడటం హాస్యాస్పదం

### వైసీపీ పాలనలో ఏనాడైనా పొగాకు రైతుల సమస్యలు పట్టించుకున్నారా?
### పొగాకు రైతులకు అండగా నిలిచింది కూటమి ప్రభుత్వమే
### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జులై 22)



పొగాకు రైతుల గురించి పులివెందుల ఎమ్మెల్యే జగన్ మాట్లాడటం హాస్యాస్పదమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. బుధవారం అమరావతి సచివాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ పొగాకు రైతుల గురించి పులివెందుల ఎమ్మెల్యే జగన్ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. వైసీపీ పాలనలో ఏనాడైనా పొగాకు రైతుల సమస్యలు పట్టించుకున్నారా? పొగాకు కొనుగోళ్ల సమస్యపై సీఎం చంద్రబాబు నాయుడు యుద్ధ ప్రాధికన పొగాకు బోర్డు,అధికారులతో సమీక్షించారు, కేంద్ర మంత్రులతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రులు, ఎంపిలు ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలసి పొగాకు రైతులకు అండగా నిలవాలని కోరామన్నారు. అవసరమైతే వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నామన్నారు. దీనికి కేంద్రం సానుకూలంగా స్పందించి ఆర్డర్లు లేకపోయినా సరే రైతుల దగ్గర్నుంచి పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని బోర్డు, ట్రేడర్స్‌ని ఆదేశించిందని తెలిపారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, వారికి అన్ని విధాల అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. గతేడాది 25 మిలియన్ల బర్లీ పొగాకు రూ.304 కోట్లతో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. రైతులు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా తక్షణమే స్పందించి ఆదుకుంటున్నామన్నారు. జగన్ 5 ఏళ్ల పాలనలో పొగాకు రైతులకు నష్టమే తప్ప, జరిగిన మేలు శూన్యమని మంత్రి స్వామి అన్నారు.

# పొగాకు రైతులతో వైయస్ జగన్ సమావేశం

### సమావేశంలో పాల్గొన్న బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 22)

పొగాకు రైతులతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వచ్చే వారం, పది రోజుల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తామన్నారు. ధరల సంక్షోభంతో రైతులు తల్లడిల్లుతున్న జిల్లాల్లో రైతులకు



మద్దతుగా వైయస్సార్‌సీపీ ఆందోళనలు నిర్వహించాలన్నారు. గత ఏడాది ప్రకాశం జిల్లాలో పర్యటించిన నేపథ్యంలో, ఈసారి గోపాలపురం లేదా జంగారెడ్డిగూడెంలో పర్యటిస్తానని తెలిపారు. అక్కడి పొగాకు రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడంతోపాటు, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే కార్యక్రమాన్ని చేపడతానన్నారు. ఈ పర్యటన తర్వాత కూడా ప్రభుత్వంలో చలనం రాకపోతే, కొద్దిరోజుల వ్యవధిలో కందుకూరులో మరో పర్యటన ఉంటుందన్నారు. పొగాకు రైతుల సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం స్పందించే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తారు. ఏ జిల్లాలో, ఏ పంట రైతులు ఇబ్బందులు పడుతున్నా వైయస్సార్‌సీపీ వారికి అండగా నిలుస్తుందన్నారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని లేపడం సులభం. కానీ నిద్ర నటిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని లేపాలంటే మరింత గట్టిగా ఒత్తిడి తీసుకురావాల్సిందేనని చెప్పారు. రైతులకు శాశ్వతంగా మంచి జరగాలంటే ప్రజా ప్రభుత్వం రావాల్సిందేనని తెలిపారు.





# రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమంలో కొత్త ఒరవడి



### వైసీపీ పాలనలో అప్పుల ఊబిలోకి రాష్ట్రం
### ప్రభుత్వ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లండి
### రెండేళ్లలో రూ.120 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం
### నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశాన్ని ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జులై 21)

కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రజలు వైసీపీ పాలనపై విసుగెత్తి 2024 ఎన్నికల్లో కూటమికి భారీ మెజార్టీతో విజయం అందించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడంతో పాటు ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఉద్యోగులకు రూ.85 వేల కోట్ల బకాయిలను దశలవారీగా చెల్లిస్తున్నట్లు తెలిపారు.

**సంక్షేమ పథకాల అమలు....**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛనును రూ.4 వేలకు పెంచిందని, 'తల్లికి వందనం' పథకం ద్వారా కుటుంబంలోని ప్రతి విద్యార్థికి విద్యా సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు పెట్టుబడి సాయం, 'దీపం' పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు వివరించారు. చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు ఉచిత విద్యుత్, రూ.5కే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. పేదలకు ఐదు లక్షల ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్ చార్జీల పెంపు జరగలేదని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టినట్లు, రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందించినట్లు చెప్పారు.

**సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.18 కోట్లు...**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పర్చూరు నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ.18 కోట్ల మేర సహాయం మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. క్యాంపు కార్యాలయంలోనే దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసి అర్హులకు సకాలంలో చెక్కులు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# పొగాకు రైతులతో వైయస్ జగన్ సమావేశం

కాని అప్పటివరకు రైతుల సమస్యలను వదిలిపెట్టకుండా ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తామన్నారు. పొగాకు వేలం ప్రారంభమై దాదాపు 94 రోజులు గడిచినా, పండిన పంటలో కేవలం 16.5 శాతం మాత్రమే కొనుగోలు చేశారు. రాష్ట్రంలో సుమారు 232 మిలియన్ కిలోల పొగాకు పండితే, ఇప్పటివరకు కేవలం 38 మిలియన్ కిలోలు మాత్రమే కొనుగోలు చేశారు.

సాధారణంగా 100 రోజుల్లో పూర్తికావాల్సిన కొనుగోలు ప్రక్రియలో 94 రోజులు గడిచినా ఐదో వంతు పంట కూడా కొనకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. సెప్టెంబరులో కర్ణాటకలో వేలం ప్రారంభమైతే వ్యాపారులు అక్కడికి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. అప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన పంటను ఎవరు కొంటారనే భయాందోళన రైతుల్లో నెలకొందన్నారు. పొగాకు ధర రూ.200కు తగ్గకూడదని చంద్రబాబు సమీక్షలో చెప్పిన మరుసటి రోజే మార్కెట్లో ధరలు భారీగా పడిపోయాయన్నారు. పొదిలిలో రూ.179, టంగుటూరులో రూ.184, కనిగిరిలో రూ.184, కందుకూరులో రూ.186, జంగారెడ్డిగూడెంలో రూ.170, గోపాలపురంలో రూ.130కు కొనుగోలు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి హెచ్చరించిన మరుసటి రోజే ధరలు పడిపోవడం వ్యాపారుల సిండికేట్ ఎంత బలంగా ఉందో తెలియజేస్తోందన్నారు. ఏదో ఒక ధరకు మా పంట కొనండి, మమ్మల్ని బతికించండి అని రైతులు వేడుకోవాల్సిన దుస్థితికి చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చింది. కొనుగోళ్లలో నో బిడ్లు పెట్టడం, పెద్దఎత్తున బేళ్లను తిరస్కరించడం ద్వారా రైతులను మరింత నష్టపరుస్తున్నారు. వ్యాపారుల మధ్య పోటీ పెరిగి రైతులకు మంచి ధర రావాలనే ఉద్దేశంతో టొబాకో బోర్డు ఏర్పాటైంది. కానీ చంద్రబాబు పాలనలో ఆ లక్ష్యమే పూర్తిగా దెబ్బతింది. వ్యాపారులంతా సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గిస్తున్నా ప్రభుత్వం



ప్రేక్షకపాత్ర పోషిస్తోంది. నిబంధనలు పాటించని కంపెనీలపై ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. ఏ కంపెనీ లైసెన్సునూ సస్పెండ్ చేయలేదు. ఒక్క వ్యాపారినీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టలేదు. ఎంత పంట వేయాలో, ఎంత పరిమాణంలో కొనుగోలు చేస్తామో ముందుగా హామీ ఇచ్చిన లైసెన్స్‌దారులు ఇప్పుడు తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. లైసెన్స్ పొందిన వ్యాపారులు హామీ ఇచ్చిన మేరకు రైతులకు నష్టం రాని ధరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మార్క్‌ఫెడ్‌ను కొనుగోళ్లలోకి తీసుకొచ్చి ప్రభుత్వం రైతుల తరఫున నిలబడుతోందనే బలమైన సంకేతం ఇవ్వాలి. వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా మార్క్‌ఫెడ్‌ను పొగాకు వేలం ప్లాట్‌ఫారంపైకి తీసుకొచ్చాం. మార్క్‌ఫెడ్ రంగప్రవేశంతో మార్కెట్లో నిజమైన పోటీ ఏర్పడి, వ్యాపారుల సిండికేట్ విచ్ఛిన్నమైంది. ప్రభుత్వం రైతుల తరఫున కొనుగోళ్లకు సిద్ధంగా ఉందనే భయం వ్యాపారుల్లో ఏర్పడడంతో పొగాకు ధరలు పెరిగాయి. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం మార్క్‌ఫెడ్‌ను కొనుగోళ్లలోకి రానివ్వకుండా అడ్డుకుంటోంది. దీనివల్ల వ్యాపారుల సిండికేట్‌కు మరింత బలం చేకూరుతోంది.

వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పొగాకు రైతులకు అండగా నిలిచింది. ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందనే స్పష్టమైన సంకేతంతో అనంతర కాలంలో పొగాకు ధరలు నిరంతరం పెరిగాయి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు దాదాపు రూ.3,000 కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేశాం. ఐదేళ్లలో పంటల కొనుగోళ్లు, మార్కెట్ జోక్యం కోసం రైతుల తరఫున సుమారు రూ.7,800 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి రైతుభరోసా కేంద్రాన్ని వ్యవసాయ ధరల పర్యవేక్షణ కేంద్రంగా మార్చామన్నారు. ప్రతి పంటకు కనీస గిట్టుబాటు ధరలను ఆర్బీకేల్లో బోర్డులపై ప్రదర్శించాం. ధరలు కనీస స్థాయి కంటే తగ్గిన వెంటనే ఆర్బీకే వ్యవసాయ సహాయకుడు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసే వ్యవస్థను తీసుకొచ్చాం. ప్రతి జిల్లా జాయింట్ కలెక్టర్‌ను మార్క్‌ఫెడ్ జాయింట్ ఎండీగా నియమించి, ధర పడిన ప్రాంతంలో వెంటనే కొనుగోళ్లు చేపట్టేలా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం వెంటనే మార్కెట్లో జోక్యం చేసుకోవడంతో పోటీ ఏర్పడి, రైతులకు గిట్టుబాటు ధరలు లభించాయి. గతంలో ప్రభుత్వం రైతులకు తోడుగా ఉందనే భరోసా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం తమకు అండగా లేదనే భావన రైతుల్లో నెలకొంది. ప్రభుత్వ నిర్లక్ష్యమే దళారులు, వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకునే పరిస్థితికి కారణమైంది. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతు ముఖంలో చిరునవ్వు ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడకపోతే వైయస్సార్‌సీపీ చూస్తూ ఊరుకోదు. పొగాకు రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంది. సమావేశంలో దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతం పెంపే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 22)

వసతి గృహాల్లో చదివే విద్యార్థుల అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతం పెంపే లక్ష్యంగా అందరు అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం జిల్లాలోని అన్ని సంక్షేమ శాఖ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల మెనుకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని నిబంధనలకు లోబడి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. దీని విషయంలో పబ్లిక్ పర్ఫెక్షన్ బాగలేదన్నారు. హాస్టల్ సిబ్బంది విద్యార్థుల ప్రవర్తనను గమనించి వారిని మంచి నడవడిక మార్గంలోకి తేవాలన్నారు. వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి వసతి, ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు వసతి గృహాలను సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులకు లీప్ ఇయర్ డౌన్లోడ్ చేయించాలని తెలిపారు. గత ఏడాది కంటే మరింత ఉత్తీర్ణత సాధించేందుకు అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ఐవిఆర్ఎస్ సర్వేలో పర్ఫెక్షన్ తగ్గిపోయిందని దీన్ని మరింత మెరుగుపరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విధి నిర్వహణ, విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డిఇఓ సుబ్బారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మలా జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకానికి 11,500 మంది విద్యార్థులు అర్హులు

### 713 మంది అనర్హులకు గ్రీవెన్స్ అవకాశం

### 11,429 మంది తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ





Final Eligible & ineligible List for Thalliki Vandanam - 2026-2027

| SL NO | SGSW NAME | TOTAL ELIGIBLE | TOTAL INELIGIBLE | TOTAL | NPCI ACTIVE | NPCI IN ACTIVE |
|---|---|---|---|---|---|---|
| 1 | CHAPALAMADUGU | 688 | 34 | 722 | 687 | 1 |
| 2 | GANGAVARAM | 513 | 20 | 533 | 511 | 2 |
| 3 | ISUKATRIPURAVARAM-1 | 761 | 36 | 797 | 759 | 2 |
| 4 | ISUKATRIPURAVARAM-2 | 807 | 35 | 842 | 800 | 7 |
| 5 | KOMAROLU | 596 | 34 | 630 | 591 | 5 |
| 6 | MALLAPALEM | 481 | 33 | 514 | 476 | 5 |
| 7 | MANEPALLI | 516 | 28 | 544 | 511 | 5 |
| 8 | MARRIVEMULA | 718 | 33 | 751 | 713 | 5 |
| 9 | MUTUKULA | 1235 | 58 | 1293 | 1227 | 8 |
| 10 | NARAJAMULA THANDA | 218 | 31 | 249 | 214 | 4 |
| 11 | NAYUUPALEM | 391 | 17 | 408 | 391 | 0 |
| 12 | PEDDA PRC | 345 | 29 | 374 | 342 | 3 |
| 13 | PIDIKITIVANIPALLI | 572 | 70 | 642 | 568 | 4 |
| 14 | PULLALACHERUVU-1 | 760 | 88 | 848 | 754 | 6 |
| 15 | PULLALACHERUVU-2 | 772 | 78 | 850 | 768 | 4 |
| 16 | RACHAKONDA | 917 | 57 | 974 | 914 | 3 |
| 17 | SATHAKODU | 872 | 19 | 891 | 866 | 6 |
| 18 | YANDRAPALLI | 338 | 13 | 351 | 337 | 1 |
| | TOTAL | 11500 | 713 | 12213 | 11429 | 71 |

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 22)

పుల్లలచెరువు మండలంలో తల్లికి వందనం 2026-27 పథకం అమలులో భాగంగా మొత్తం 12,213 మంది విద్యార్థులను పరిశీలించగా, వారిలో 11,500 మంది అర్హులుగా, 713 మంది అనర్హులుగా ప్రభుత్వం గుర్తించినట్లు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మరియదాసు తెలిపారు.అనర్హులుగా గుర్తించిన 713 మందిలో వాస్తవానికి అర్హులైన వారు ఎవరైనా ఉంటే, తమకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత స్వర్ణ గ్రామం కేంద్రానికి వెళ్లి గ్రీవెన్స్ దరఖాస్తు సమర్పించాలని ఆయన సూచించారు. అధికారులు పరిశీలించి అర్హత ఉన్నట్లు నిర్ధారించినట్లయితే, వారిని రెండో జాబితాలో అర్హులుగా చేర్చి పథక ప్రయోజనం కల్పిస్తామని తెలిపారు.ఇప్పటికే అర్హులుగా గుర్తించిన 11,500 మందిలో 11,429 మంది తల్లుల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం నేరుగా నగదు జమ చేయనున్నట్లు వెల్లడించారు. అయితే, 71 మంది తల్లుల బ్యాంకు ఖాతాలకు యన్‌పిసిఐ లింక్ యాక్టివ్ లేకపోవడం వల్ల ప్రస్తుతం నగదు జమ కాకపోవచ్చని పేర్కొన్నారు. అలాంటి లబ్ధిదారులు తమకు ఖాతా ఉన్న బ్యాంకుకు వెళ్లి యన్‌పిసిఐ మ్యాపింగ్ (లింక్) యాక్టివ్ చేయించుకుంటే, అనంతరం ప్రభుత్వం వారి ఖాతాల్లో నేరుగా పథకం మొత్తాన్ని జమ చేస్తుందని ఎంపీడీఓ మరియదాసు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తల్లికి వందనం నిధుల విడుదలపై హర్షం




(షణ్ముఖ వెలుగు,అద్దంకి , జులై 22)

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం నిధులు విడుదల కావడంతో అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో బుధవారం హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే, మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పథకం పేద విద్యార్థుల చదువులకు ఎంతో తోడ్పడుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, పార్టీ నాయకులు, మహిళలు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమంలో కొత్త ఒరవడి



సాగునీటి ప్రాజెక్టుల పై దృష్టి....

పట్టిసీమ ప్రాజెక్టు వల్ల గోదావరి జలాలు రాయలసీమ ప్రాంతానికి చేరి సాగు, తాగునీటి అవసరాలు తీరుతున్నాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పనులను ప్రభుత్వం వేగవంతం చేసిందని, ప్రాజెక్టు పూర్తయితే కొమ్మమూరు కాలువ ఏడాది పొడవునా పూర్తిస్థాయిలో నీటితో ప్రవహించే అవకాశం ఉంటుందని తెలిపారు. గుంటూరు ఛానల్ ద్వారా పర్చూరు ప్రాంతానికి గోదావరి జలాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

మౌలిక వసతుల అభివృద్ధి....

'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.120 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, గుంతలు లేని రహదారుల లక్ష్యాన్ని త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.80 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. లక్కవరం, జంగమహేశ్వరపురం, చెన్నంబోట్లవారిపాలెం, ఏదుబడి గ్రామాల్లో ఈనాం భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేయాలి...

ఓటర్ల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. మృతులు, వలస వెళ్లిన వారి ఓట్ల వివరాలను సేకరించి సంబంధిత అధికారులకు అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం విజయాన్ని సాధించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, పరిశీలకుడు షేక్ షమీమ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, పోద వీరయ్య, షేక్ సంసుద్దీన్, తిరుమలశెట్టి శ్రీహరి, ఎన్ఎస్పి ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు చక్రపాణి, కార్పొరేషన్ డైరెక్టర్లు మలెంపాటి చిన్ననారాయణ, కారుమంచి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 'క్రాప్ లైఫ్ ఇండియా' సేవలు అభినందనీయం

చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. వ్యవసాయశాఖ సహకారంతో జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ ఎరువుల రహిత సేద్యం పై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సంస్థ కార్యక్రమాలను కలెక్టర్ ప్రశంసిస్తూ విచక్షణారహితంగా ఎరువుల వినియోగం వలన ఆహార పదార్థాలలో వాటి అవక్షేపాలు ఉండి క్యాన్సర్ ప్రమాదానికి దారితీస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేలా క్రాప్ లైఫ్ ఇండియా విస్తృతంగా రైతులకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని చెప్పారు. కాగా రబీ సీజన్‌లో కూడా మరోసారి జిల్లా వ్యాప్తంగా తాము పర్యటిస్తామని ప్రతినిధులు తెలిపారు.

## రీ సర్వేను వేగవంతం చేయండి

ఈ ప్రక్రియను ముగించాలని తెలిపారు. వీఆర్వో, సర్వేయర్ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉంచుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా సిబ్బంది కొరత ఉంటే మరి కొంతమంది సహకారంతో రీ సర్వేను పూర్తి చేయాల్సిన బాధ్యత మీదేనన్నారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని తాహసిల్దార్లు చూడాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. అనుకున్న ప్రకారం సెప్టెంబర్‌లో రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందజేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నందున, ఆదిశగా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు విడుదల

### అలగాయపాలెం హైస్కూల్లో తరగతి గదులు ప్రారంభించిన ఎమ్మెల్యే

### రూ.10 లక్షలతో భవనం నిర్మించిన హేచరీస్ యజమానులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 22)

మండలంలోని కరేడు పంచాయతీ అలగాయపాలెం జడ్పీ హైస్కూల్‌లో సుమారు రూ.10 లక్షల ఖర్చుతో నాలుగు గదులతో కూడిన రెండంతస్తుల భవనాన్ని హేచరీస్ యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్మించగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. పీ4 కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో ముందుకు వచ్చి, భవనాన్ని అన్ని వసతులతో నిర్మించిన దాతలను ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంతంలో వ్యాపారాలు చేసుకునేవారు, స్థానిక ప్రజల అవసరాలు గమనించి, ఆర్థికంగా తోడ్పాటు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా, రెండవ విడతగా ఈరోజు రాష్ట్రంలో 67.50 లక్షల మంది విద్యార్థులకు రూ.10,120 కోట్ల రూపాయలను తల్లుల ఖాతాలో జమ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటిలో ఎంతమంది చదువుతుంటే, అంత మందికి రూ.15 వేలు చొప్పున ఇస్తున్నామన్నారు. అలగాయపాలెం పాఠశాలలో ఈ ఏడాది 184 మంది విద్యార్థులకు రూ.27.60 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు జరిగాయని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు అందించామన్నారు. మధ్యాహ్న భోజనం కూడా నాణ్యతతో పెడుతున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక లీప్ స్కూల్ ను మోడల్గా తీర్చిదిద్దేలా లోకేష్ గారు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ద్వారా పాఠశాలల్లో పెండింగ్ సమస్యలు, విద్యార్థుల విద్యా ప్రమాణాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ముందు చూపున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ అడుగుజాడల్లో నడవటం గర్వంగా ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఉలవపాడు నుంచి అలాగాయపాలెం వరకు నడుస్తున్న ఆర్టీసీ బస్సును విద్యార్థుల కోసం, రెండు కిలోమీటర్ల దూరంలోని అంకమ్మపాలెం వరకు పొడిగించాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆదాము, హేచరీస్ యజమానులు సుబ్బాజీ, ఏవీఎస్ రాజు, పాటిబండ్ల మాల్యాద్రి, డిప్యూటీ డిఇఓ రవీంద్ర, ఎంఈఓ లు రత్నం, రమణయ్య, హైస్కూల్ హెచ్ఎం చంద్రమౌళి, స్థానిక నాయకులు కోమట్ల వెంకట రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెల్లేటి వెంకటరామిరెడ్డి, గుమ్మడి శ్రీనివాసులురెడ్డి, వాయల జాలమ్మ, శ్రీను, మండల నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, బాలమురళి, చెంచురామిరెడ్డి, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆంధ్రాలో విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలిపిన నారా లోకేష్

## కార్పొరేట్, పాఠశాలల ఆటకట్టించిన ప్రభుత్వం- ప్రజల హర్షాభివందనాలు









(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 22)

ప్రపంచంలో ఎక్కడ అక్షరాస్యత శాతం అధికంగా ఉంటుందో అక్కడ ఉన్న ఆ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల అభివృద్ధిపదంలో నడుస్తాయని విజ్ఞుల అభిప్రాయం. కానీ రాజకీయ వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి గత ఏడాది వరకు కార్పొరేట్, పాఠశాలలకే పెద్ద పీట దక్కేది దాంతో కోట్లాది రూపాయలు దోచుకునేవారు. దీంతో ప్రభుత్వ విద్యారంగ వ్యవస్థ నీరు కారిపోయేది. ఇలాంటి పరిస్థితులను గమనంలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతో విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దార్శనికుడు, యువనాయకుడైన నారా లోకేష్, ఏ రాష్ట్రాలలో అక్షరాస్యత శాతం అధికంగా ఉందో అక్కడ అవలంబిస్తున్న విద్యావిధానాలను అవగాహన కల్పించుకునేందుకు మన రాష్ట్రంలోని కొంత మంది ఉత్తమ ప్రధానోపాధ్యాయులను ఎంపిక చేసుకుని లోకేష్ తమ వెంట తీసుకొని సింగపూర్ లాంటి ప్రాంతాలకు వెళ్లి అక్కడి విద్యా విధానాలను అవగాహన చేసుకుని ఆంధ్ర రాష్ట్ర విద్యారంగంలో వినూత్న మార్పులను చేసి విద్యారంగాన్ని అభివృద్ధిపదంలో నడిపి విద్యారంగానికి పెద్దపీట వేయాలన్న ఉద్దేశంతో ఆంధ్ర రాష్ట్రంలో విద్యారంగానికి వేల కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని రాష్ట్రాలలో కల్లా ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపాలన్న లక్ష్యంతో విద్యావ్యవస్థకు ఉన్నతమైన స్థానం కల్పించేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ బృందమంతా సంయుక్తంగా కలిసికట్టుగా ఈ ఏడాది అనగా 2025-2026 మార్చి నెలలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు తమ సత్తా చాటి కార్పొరేట్, విద్యాసంస్థల నోర్లు మూపించడం జరిగింది. దీంతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నిలబడటం ఒక చరిత్ర అన్నారు. ఈ ఏడాది విద్యార్థులు సాధించిన ఫలితాలు రాజకీయ చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచింది. అంతేకాక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఆరు మంది చొప్పున 134 మంది షైనింగ్ స్టార్ విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకమైన గౌరవం లభించే విధంగా ప్రోత్సాహ బహుమతులు ఇచ్చేందుకు ప్రతి పాఠశాలలో టాపర్స్‌ను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా మార్కాపురం జిల్లా కేంద్రంలోని స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతల చేతుల మీదుగా తర్లుపాడు మండలంలోని కుగ్రామాలైన పిఎంశ్రీ కలుజువ్వలపాడు, తుమ్మలచెరువు, పోతలపాడు, చెన్నారెడ్డిపల్లి, తాడి వారిపల్లి, తర్లుపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల నుండి టాపర్స్ గా ఎంపిక కాబడిన దారెడ్డి వెలుగొండరెడ్డి, ఈర్ల గురు అనూష, రాజారపు శివ అనిల్, మద్దికుంట దేవేంద్రకుమార్, బానావత్ అంజా నాయక్, రాచీటి ప్రియా వర్షితలకు రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ ఎం విజయసునీతలు ఒక్కొక్కరికి రూ.20 వేల నగదు, మెడల్స్, సర్టిఫికేట్లను ప్రోత్సాహక బహుమతులుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన అతిథులు సంయుక్తంగా మాట్లాడుతూ పాఠశాలలలో విద్యాభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులైన చిలకపాడు సత్యనారాయణ, ఎం సుధాకర్, ఇతర ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇదే స్ఫూర్తితో పాఠశాల ఉపాధ్యాయ బృందం రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వ విద్యారంగాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపి, కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా కృషి చేసి వాటిని మట్టి కరిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడి లింగేశ్వరరెడ్డి, డిఈఓ సామ సుబ్బారావు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మార్కాపురం డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా ప్రగడ శ్రీనివాసులు నియామకం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 22)

పెద్దారవీడు మండల విద్యాశాఖాధికారిగా సమర్థవంతంగా సేవలందిస్తున్న ప్రగడ శ్రీనివాసులుని మార్కాపురం డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా (డిప్యూటీ ఈఓ) నియమించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దారవీడు మండలంలో విద్యా రంగ అభివృద్ధికి శ్రీ ప్రగడ శ్రీనివాసులు విశేష కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను మెరుగుపరచడం, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం, ప్రభుత్వ బడులో విద్యార్థుల రోల్ పెంచడం,బోధన-అభ్యసన ప్రక్రియను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఉపాధ్యాయులతో సమన్వయం సాధిస్తూ ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు ప్రగడ శ్రీనివాసులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కస్తూరిభా గాంధి బాలికా విద్యాలయాల సమగ్ర అభివృద్ధి పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

దేశంలోని కస్తూరిభా గాంధి బాలికా విద్యాలయాలలోని మౌలికసదుపాయాలు అంచనా, ప్రయోగశాలలు, తరగతి గదులు, భోదనా పోస్టులు మంజూరు, కార్యక్రమాల అమలు, పనిచేయుచున్న ఏజన్సీల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ దేశంలోని కస్తూరిభా గాంధి బాలికా విద్యాలయాలకు సంబంధించి అన్ని విషయాల పై అధ్యయనానికి 2022-23లో పాఠశాల విద్యాశాఖ నియమించబడినదని, మౌలికసదుపాయాలు అంచనా, ప్రయోగశాలలు , తరగతిగదులు, భోదనా పోస్టులు మంజూరు, కార్యక్రమాలు అమలు, ఏజన్సీల పనితీరుతోపాటు, ఆర్థిక నిర్వహణ, పరిపాలన, విద్యార్థులు, తల్లితండ్రులు ఆద్యాపకులు, వార్డెన్లు , అధికారుల నుండి అభిప్రాయాలను సేకరించి విద్యాలయాల అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి పరచుటకు సూచనలతో నివేదిక పంపుతుందని తెలిపారు. వారి నివేదిక ప్రకారం ఇంటర్ వరకు తరగతులను పెంపుదల, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, భోధనాబ్యాస సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు, క్రీడా సౌకర్యాలు ఏర్పాటు, అధ్యాపకులకు, వార్డెన్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేశంలో మొత్తంలో 4,205 సాంకేతిక ప్రయోగశాలలు మంజూరు కాగా 3,143 పనిచేస్తున్నాయని, 4,381 తరగతి గదులకు గాను 3,088 పనిచేస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో మంజూరయిన 497 ప్రయోగశాలలు, 497 తరగతి గదులు మొత్తం పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రకాశం జిల్లాలో 37 విద్యాలయాలు పనిచేస్తున్నాయని, అందులో 33 ప్రయోగశాలలు, తరగతి గదులు ఏర్పాటు చేయబడ్డాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# నీట్ లీకేజీ పై ప్రశ్నిస్తే విద్యార్థులను రక్తం వచ్చేలా కొడతారా

**88 సార్లు ప్రశ్న పత్రాలు లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి**

**విద్యార్థి, రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రధాని మోడీ సైతం రాజీనామా చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు - జంగాల అజయ్ కుమార్ డిమాండ్**

**ఆగస్టు 6 నుండి 15 వరకు రాష్ట్ర సిపిఐ ప్రచార జాతా**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

దేశ ప్రధాని రాక్షస పాలన కొనసాగిస్తూ ప్రజల రక్తాన్ని కళ్ళ చూస్తూ ఆనందం పొందుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మొత్తం ఢిల్లీ వైపు చూస్తుందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులపై లాఠీల వర్షం, టియర్ గ్యాస్, రక్తంతో జంతర్ మంతర్ సాక్షిగా ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు. నీట్ ప్రశ్నాపత్రాలు లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిజెపి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 20,21 తేదీలలో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ ప్రధాని చేతకాని పాలనకు నిదర్శనం అన్నారు. మోడీ పాలనలో 88 సార్లు ప్రశ్నపత్రాల లీకేజీ కి బాధ్యత వహించాలంటూ సామాజిక కార్యకర్త సోనం వాంగ్ చుక్ 22 రోజులుగా ఆవరణ నిరాహార దీక్ష చేసినప్పటికీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి కనీస స్పందన కరువైందని అన్నారు. 22వ రోజున బలవంతంగా, పాశవీకంగా, దారుణంగా లా కెళ్ళి హాస్పిటల్లో చేర్పించారు అన్నారు. అయినప్పటికీ సోనం వాంగ్ చుక్ హాస్పిటల్లో కూడా దీక్షలు చేపట్టారన్నారు. దీంతో ఆగ్రహం కట్టలు తెంచుకున్న దేశ యువతను పట్టుకోవడం ఎవరి తరం కాలేదన్నారు. వీరి ఉద్యమానికి మద్దతుగా కాంగ్రెస్ తో పాటు, ఇండియా కుటుంబంలోని పార్టీలన్నీ నిలిచాయన్నారు. వీరితో పాటు ఉద్యమంలో పాలు పంచుకున్నాయన్నారు. చివరకు దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా చర్చలు జరిపిన ఫలితం శూన్యంగా మారిందన్నారు. ఢిల్లీలోని విద్యార్థి ఉద్యమానికి, రైతాంగ ఉద్యమానికి సిపిఐ తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పేర్కొన్నారు. అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ హర్యానా, పంజాబ్ రైతాంగాన్ని ఢిల్లీలోకి అడుగుపెట్టనివ్వకుండానే ఢిల్లీ సరిహద్దులలో అడ్డుకోవడం ప్రధాని సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. కనీసం రైతుల గోడును వినేందుకు కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇష్టపడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ హయాంలో దేశంలో ఆర్థిక, పారిశ్రామిక విధ్వంసం చోటుచేసుకుందన్నారు. కార్పొరేట్లకు వరాలు, సామాన్యులపై భారాలు అన్న తీరుగా మోడీ పాలన సాగుతుందన్నారు. దీనికి రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, జగన్ వంత పాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఒకరిపై ఒకరు దూషణలు చేసుకుంటున్నప్పటికీ వీరి ముగ్గురు మోడీ శిష్యులే అన్నారు. ఢిల్లీలో విద్యార్థులపై ఇంత ఘోరం జరుగుతున్న ఒకరు రాక్షస పాలనను వ్యతిరేకించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా రక్తపాతం ఏరులై పారుతుంది అన్నారు. సాయి కృష్ణ అనే యువకుడిని పోలీసులు కాల్చి చంపి, బూడిద కూడా మిగిల్చకుండా చేశారన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఆగస్టు ఆరో తేదీ నుండి 16వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు, ప్రచార యాత్రలు సిపిఐ నిర్వహిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే సెప్టెంబర్ 1వ తేదీన చలో పార్లమెంటు కార్యక్రమాలు కూడా జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైందన్నారు. కరెంట్ బిల్లులు పెంచమని చెప్తూనే, మరోపక్క యదేచ్ఛగా పెంచుతున్నారన్నారు. కొత్త పింఛన్ల జాడ లేదన్నారు. ప్రజల నుండి వస్తున్న అర్జీలు కేవలం ఎస్ఎంఎస్ లు, కాగితాల వరకే పరిష్కారం అవుతున్నాయి తప్ప, వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధుల కనుసనల్లో అధికారులు పని చేస్తున్నారే తప్ప, స్వతంత్రంగా ప్రజలకు న్యాయం చేసేందుకు ముందుకు రావటం లేదని విమర్శించారు. 22 ఏ సమస్య అలాగే ఉందన్నారు. డీకే భూముల రైతులకు ఎటువంటి రైతు భరోసా, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందటం లేదని అన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. బజ్జీనియా పొగాకు మద్దతు ధర కోరుతూ ఈనెల 23వ తేదీ నుండి, 26వ తేదీ వరకు నిర్వహించే బైకు ప్రచార జాత కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ఎస్ఐ సిహెచ్ శివబసవరాజు**



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 22)

మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యూ బిగినింగ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థి దశ నుంచే సైబర్ నేరాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో అన్న విషయాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మండల ఎస్ఐ సిహెచ్ శివ బసవరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివబసవరాజు మాట్లాడుతూ అమ్మాయికి (18), అబ్బాయికి(21)లు వివాహ వయస్సులన్నారు. వివాహ వయసు రాకుండానే వివాహం చేసుకున్నట్లయితే వారు అనేక రోగాల బారినపడే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. అందుకే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. చిన్నతనంలోనే డ్రగ్స్‌కు అలవాటు పడిపోతే బంగారం లాంటి జీవిత భవిష్యత్తు అనేక దుష్ప్రభావాలకు లోనై మానసిక రుగ్మతలకు గురవుతారన్నారు. మైనర్‌లు డ్రైవింగ్‌లకు పాల్పడకుండా, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. సైబర్ క్రైమ్, తదితర సామాజిక అంశాల పై బాల్యదశ నుండే విద్యార్థులు సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు క్షుణ్ణంగా పలు అంశాల పై సూచనలు, అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు మంచి క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత కలిగి ఇష్టపడి విద్యనభ్యసించిన వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. భవిష్యత్తులో వారు సమాజభద్రత, సమాజం పట్ల గౌరవం,సేవాతత్పరతతో మెలుగుతారన్నారు. అంతే కాక చట్టాలను గౌరవిస్తూ, బాధ్యతాయుతంగా నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎంతో ఉపయోగకరమైన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న న్యూ బిగినింగ్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వారిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు తరపున చిన్నా, రవికుమార్, ప్రసన్న, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు పి కోటిమోహన్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం హరితోదయలో భాగంగా ర్యాలీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

స్థానిక మంగమూరురోడ్డు శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం హరితోదయలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శేషయ్య మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులకు చెట్లను నాటడం, వాటిని సంరక్షణ వంటి భాద్యతలు నేర్పించడానికి ఈ ర్యాలీని నిర్వహించామన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ భాద్యతగా పర్యావరణాన్ని కాపాడాలని ఆశించారు. ప్లాస్టిక్ నివారణ, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, పరిశుభ్రతను చాటే ప్లకార్డులు విద్యార్థులు పట్టుకుని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ నాగమణి, డీన్ సాయిరాం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నవోదయలో రీజినల్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయంలో రీజినల్ స్థాయి బాక్సింగ్ పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటరావు ముఖ్య అతిథిగా వచ్చి బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి, భావోద్వేగాలను అదుపులో ఉంచుకొనేందుకు క్రీడలు దోహదం చేస్తాయని, అలాగే ప్రతి క్రీడా కారుడు క్రమ శిక్షణ, ప్రణాళిక తో ఆటలు ఆడాలి అప్పుడే క్రీడలలో పేరుతో పాటు విలువలు కలిగిన మంచి విజేతలు కాగలరని పేర్కొన్నారు.విద్యా లయం ఇన్ చార్జి ప్రిన్సిపల్ ఎ. రఘు మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆటపాటల్లో పాల్గొనడం ముఖ్యమని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంగణంలో విజయవంతంగా బాక్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ రీజినల్ బాక్సింగ్ పోటీలను నిర్వహించెందుకు అవకాశం ఈ విద్యాలయంకు ఇచ్చినందుకు నవోదయ విద్యాలయం హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ బి. చక్రపాణి , క్లస్టర్ అసిస్టెంట్ కమీషనర్ హేమలత వారికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎ.రఘు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, అండమాన్ నికోబార్, పుదుచ్చేరి పరిధిలోని విద్యాలయాల నుండి అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాలలో బాల,బాలికలందరు బాక్సింగ్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యాలయం సీనియర్ టీచర్ తాతయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్.కిషోర్ కుమార్, విద్యాలయ సిబ్బంది అందరు, వివిధ విద్యాలయాల ఎస్కార్ట్ టీచరులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం దేశీయ రైతాంగానికి ఉరికంబం

## అసమతుల్య వాణిజ్య ఒప్పందని వెంటనే విరమించుకోవాలి
## అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల పై పూర్తి సుంకం ఎత్తివేయడం మోడీ దిగజారుడు తనానికి నిదర్శనం
## సంయుక్త కిసాన్ మోర్చా ధర్నాలో వక్తలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)



అమెరికాతో భారత వాణిజ్య ఒప్పందం దేశీయ రైతాంగం పట్ల ఉరికంభంగా మారుతుందని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అన్నారు. అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై భారత్ సంతకాలు చేయవద్దు అని డిమాండ్ చేస్తూ ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరి నాంచార్లు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి కోటేశ్వరరావు అధ్యక్షత వ్యవహరించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ భారతదేశంలో సమృద్ధిగా పండే పంటలైన గోధుమ, మొక్కజొన్న, శనగ లతో పాటుగా పాడి ఉత్పత్తులు ఎటువంటి సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి మోడీ ప్రభుత్వం ముందుకు రావడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. రూ. 5 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసేందుకు ట్రంపు ఆదేశిస్తే, దానికి మోడీ జి హుజూర్ అంటూ అనుమతించడం, అమెరికా కార్పొరేట్ వ్యాపారుల వద్ద మోడీ మోకరి వెళ్ళటం కాదా అని ప్రశ్నించారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మాబు మాట్లాడుతూ ఈ ఒప్పందం కారణంగా 11 కోట్ల మంది గా ఉన్న దేశీయ రైతాంగం, 9 కోట్లు గా ఉన్న పాడి రైతులు ఉపాధి కోల్పోయి సర్వనాశనం అవుతారని భయాందోళనలు వ్యక్తం చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత్ తో ఒక రకంగా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు మరో విధంగా చేసుకోవటం అమెరికాకే చెల్లు బాటవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా పెద్దన్న పాత్రను ఎదుర్కొని, దేశీయ రైతు ప్రయోజనాల కోసం పోరాటానికి సిద్ధమైన సంయుక్త కిసాన్ మోర్చా పోరాట పటిమను కీర్తించారు. అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి హనుమంతరావు మాట్లాడుతూ ట్రంప్ ను దురహంకార వాదిగా, యుద్ధోన్మాదిగ అభివర్ణించారు. ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ సాయి మాట్లాడుతూ అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం జరిగితే పనులు లేకుండా వచ్చే చౌక దిగుమతులు వల్ల దేశీయ రైతాంగం కోలుకోలేనంతగా నష్టపోతుందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం పొగాకు రైతులుకు జరుగుతున్న అన్యాయం గురించి, కార్పొరేట్ వ్యవస్థల దురుద్దేశం గురించి వివరించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి బాబు, పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పద్మ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు సిఎస్ సాగర్, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, గంటెనపల్లి శ్రీనివాసులు, పరిటాల సుబ్బారావు, కార్మిక సంఘం నాయకులు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 22)





మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి మార్కాపురం మండలంలోని గజ్జలకొండ, తూర్పుపల్లి, దరిమడుగు, పెద్ద యాచవరం, నాయుడు పల్లి గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గజ్జలకొండ పంచాయితీకి చెందిన గోగుల సుబ్బమ్మకు రూ. 1,08,073, జక్కంపూడి ఎల్లమందకు రూ. 50,093లు అందజేశారు. పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందన్నారు.

# మైనర్ బాలిక మిస్సింగ్ కేసును ఫోక్సో, కిడ్నాప్ కేసుగా మార్చిన ఉలవపాడు ఎస్ఐ

## కిడ్నాపర్‌ను అరెస్టు చేసి మైనర్ బాలికను తల్లిదండ్రులకు అప్పగించి ఉలవపాడు ఎస్ఐను సస్పెండ్ చేయాలి
## దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ప్రకాశం జిల్లా ఎస్పీ, కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన ఉలవపాడు ఎస్ ఐ స్పందించకపోవడంతో హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ మంగళవారం దాఖలు చేయడంతో మంగళవారం రాత్రి బాలిక మిస్సింగ్ కేసును, కిడ్నాప్ కేసుగా ఉలవపాడు ఎస్ఐ మార్చారని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తెలిపారు. బుధవారం తన కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన మర్లపాటి రోదియా మైనర్ కుమార్తె ఇంటర్ వరకు చదువుకుందన్నారు.తమ పక్కన నివసించే కీర్తి పాటి వెంకట్రావు అను బాతులు వ్యాపారం చేసే జులాయి ఈ మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మే 28వ తేదీన కిడ్నాప్ చేసి తీసుకువెళ్లాడన్నారు. చుట్టుపక్కల విచారించి జూన్ మూడో తేదీన మరలపాటి రోదియా తన మైనర్ బాలిక కిడ్నాప్ గురించి ఉలవపాడు పోలీస్టేషన్లో కేసు నమోదు చేయగా ట్రైన్ నెంబర్ క్రైమ్ నెంబర్ 60/26 బాలిక మిస్సింగ్ కేసుగా మొక్కుబడి ఉలవపాడు ఎస్ఐ కేసు నమోదు చేశారన్నారు. కిడ్నాప్ కు గురైన మైనర్ బాలిక ఆచూకీ కొరకు పోలీస్ స్టేషన్కు వెళ్లిన మైనర్ బాలిక తల్లిదండ్రులు బంధువులను ఉలవపాడు ఎస్ఐ సుబ్బారావు అవమానిస్తూ బెదిరిస్తూ ఉండేవాడన్నారు. మీ అమ్మాయి మంచిది కాదు, వాళ్లు హైదరాబాదులో ఉన్నారు. పది రోజులు గడిచాక వాళ్లే వస్తారులే అంటూ హేళన చేసేవాడన్నారు. ఉలవపాడు ఎస్ఐ తమ కూతురు కిడ్నాప్ పై కిడ్నాపరుకు అనుకూలంగా మాట్లాడుతున్న వైఖరిపై కందుకూరు సిఐ అన్వర్ భాష, కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం లకు బాలిక బంధువులు ఫిర్యాదు చేసిన వారు కూడా స్పందించక చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కిడ్నాపరుకు గొడుగు పడుతున్న ఉలవపాడు ఎస్ఐ కు వంత పాడారన్నారు. ఈ క్రమంలో దిక్కుతోసక మాదిగ కులానికి చెందిన మర్లపాటి రోదియా కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని తమ కూతురిని పోలీసులు తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావును ఆశ్రయించారు. వెంటనే జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు దగ్గరకు బాధితులను పంపించగా ఎస్పీ వద్ద నుండి కూడా బాధితులు ఆశించిన స్పందన రాలేదు మరలా ఈ విషయమై జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజుకు ఫోన్ చేసిన స్పందించలేదు. మరలా ఈ నెల 28వ తేదీన సోమవారం కలెక్టరేట్లో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజా బాబుకు మైనర్ బాలిక కిడ్నాప్ విషయం, ఉలవపాడు ఎస్ఐ సుబ్బారావు 50 రోజుల నుంచి కిడ్నాప్ కు గురైన మైనర్ బాలిక ఆచూకీ కనిపెట్టకుండా కిడ్నాపరుకు సపోర్టుగా కిడ్నాపర్‌కు మద్దతుగా మాట్లాడుతున్న చట్ట వ్యతిరేక వైఖరి పై ఫిర్యాదు చేశామన్నారు.

వెంటనే జిల్లా కలెక్టర్ రాజాబాబు కందుకూరు డిఎస్పి తో ఫోన్లో మాట్లాడగా కందుకూరు డిఎస్పి ఎప్పటిలాగే బేతాళుని ఖాకి కథ చెప్పారన్నారు అంతట తాము హైకోర్టులో కోడికత్తి శీను కేసులో వాదించిన హైకోర్టు న్యాయవాది సలీం చే హెబిఎస్ కార్పస్ పిటిషన్ డబ్ల్యూపీ 20136/2026 నెంబర్తో తాము వేయించామన్నారు. హైకోర్టు నుండి సమాచారం అందుకున్న ప్రకాశం పోలీస్ కార్యాలయం ఆదేశాలతో హుటాహుటిన మంగళవారం బాధితురాలు ఇంటికి వెళ్లి స్టేట్మెంట్ తీసుకొని 50 రోజుల నుంచి మిస్సింగ్ కేసుగా ఉన్న మాదిగ బాలిక కేసును ఫోక్స్ మరియు కిడ్నాప్ కేసుగా మార్చారన్నారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీ కలెక్టర్ ఆదేశాలను పాటించని ఉలవపాడు ఎస్ఐ కందుకూరు సిఐ డీఎస్పీలు హైకోర్టు లో హెబిఎస్ కార్పాస్ పిటిషన్ వేయటం వలన రాత్రికి రాత్రే ఫోక్స్ మరియు కిడ్నాప్ సెక్షన్లు కింద మార్చారన్నారు. ఇప్పటికైనా 50 రోజుల నుండి కిడ్నాప్ కు గురై కనిపించని మాదిగ మైనర్ బాలికను తల్లిదండ్రులకు అప్పగించాలని కిడ్నాపర్‌ను అరెస్టు చేయాలని కిడ్నాపరకు గొడుగు పడుతూ హోంశాఖ మంత్రి పాలనలో కిడ్నాపరుకు గొడుగు పట్టిన ఉలవపాడు ఎస్ఐ సుబ్బారావును సస్పెండ్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, పత్రా బంగారం, మేడికొండ మురళి, తదితరులు ఉన్నారు.

# రొయ్యల చెరువులో పడి కూలీ మృతి





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 22)

మద్యంమత్తులో రొయ్యల చెరువులో జారిపడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని పెదగంజాం పంచాయతీ కోడురివారిపాలెం గ్రామంలో జరిగింది. చిన్నగంజాం మండల ఎస్ఐ రమేష్ అందించిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రాజేంద్ర కేంద్రుక తన గ్రామం నుండి కూలి పనుల నిమిత్తం కోడూరువారిపాలెం గ్రామ శివారులో ఉన్న మున్నంగి రాజశేఖర్ రొయ్యల చెరువుల దగ్గర కూలీ పనిచేస్తున్న క్రమంలో బుధవారం ఉదయం మద్యం సేవించి చెరువులో రొయ్యల చెరువులో బోర్లాగా పడిపోయి ఉన్నట్లు, అంతట రాజేంద్రను పైకి లేపి చూడగా స్పృహ లేకుండా పడి ఉండటంతో ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు చెప్పారన్నారు. సదరు విషయమై రాజేంద్రకు వరుసకు బాబాయి అయిన లాకు కేంద్రుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జీవో నెం.396ను ఉపసంహరించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 22)

రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీవో నెం.396ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు కోరారు. కనిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు నిర్వహిస్తున్న పెన్ డౌన్ నిరసన కార్యక్రమానికి ఆయన బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ విధివిధానాలను మేము వ్యతిరేకిస్తున్నామని, చట్టబద్ధతలేని ప్రైవేటు సంస్థల పరం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా దారుణమని అన్నారు. ఇలాంటి మార్పుల వలన అవకతకలు జరిగి ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని, ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా దస్తావేజులేఖరులు, వారిని నమ్ముకుని కంప్యూటర్ ఆపరేటర్లు, గుమస్తాల జీవనభృతి కోల్పోతారని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీవో నెం.396 ను రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ మండల కన్వీనర్ పి నరేంద్ర, నాయకులు ప్రసాద్, బ్రహ్మయ్య, ఒబయ్యా, అడివయ్య, శ్రీను, ప్రసంగి, మార్క్, రోశయ్య, గరటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 22)

మండలంలోని ఉలవపాడు సెక్టార్ లో 1 అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉంది. అదే విధంగా 10 అంగన్వాడి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నందువల్ల ఆయా పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైనందు వలన దరఖాస్తులను ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు 22వ తేదీ నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని సిడిపిఓ మాధవి లత ఒక ప్రకటనలో తెలియజేశారు.

### అంగన్వాడి కార్యకర్త పోస్టుల వివరాలు

ఉప్పరపాలెం ఎస్సీ గ్రూప్ 3, అంగన్వాడి ఆయాలు 10 పోస్టులు. కే రాజుపాలెం (జనరల్ 1), ఎల్ రాజుపాలెం (జనరల్ 3), భీమవరం 1 (ఎస్సీ గ్రూప్ 2), భీమవరం 2 (ఎస్సీ గ్రూపు 3), కరేడు 3 (బిసి డి), కుమ్మరపాలెం జనరల్ 7, చినిగివారిపాలెం (జనరల్), అలగాయపాలెం (ఎస్టి), చిల్లగుంట బిసిఎ, జివిఆర్ కాలనీ (ఎస్టి) పోస్టులు ఉన్నట్లు తెలిపారు. ఆయా పోస్టులకు దరఖాస్తు చేయువారు వయస్సు 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాలలోపు వారై ఉండాలన్నారు. విద్యార్హత 10 తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

# మధ్యాహ్న భోజన పథకంలో జిల్లాకు కొత్త దిశ..!

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**త్వరలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు స్మార్ట్ కిచెన్ పరిధిలోకి**
**పెండ్లిమర్రి, పులివెందుల మండలాల్లో స్మార్ట్ కిచెన్ల పరిశీలన**
**విద్యార్థులతో కలిసి భోంచేసి నాణ్యత, సుచీ, రుచిని పరిశీలన**









**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 22)**
జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్మార్ట్ కిచెన్ వ్యవస్థను దశలవారీగా జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం స్మార్ట్ కిచెన్ల పరిశీలనలో భాగంగా పెండ్లిమర్రి మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పులివెందుల బాలురు, బాలికల జెడ్పి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, కిచెన్లలో ఆహార తయారీ, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, రవాణా, పాఠశాలలకు భోజనం చేరవేత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పులివెందులలో జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఏడాది కడప నగర పాలక సంస్థ పరిధిలోని రెండు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన స్మార్ట్ కిచెన్లు విజయవంతం కావడంతో, ఆ అనుభవాన్ని ఆధారంగా తీసుకుని ఇప్పుడు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్మార్ట్ కిచెన్ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో 20 స్మార్ట్ కిచెన్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని, వచ్చే వారంలో మరో 13 స్మార్ట్ కిచెన్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రతి స్మార్ట్ కిచెన్ పరిధిలో దశలవారీగా మరో ఒకటి లేదా రెండు పాఠశాలలను చేర్చుతూ వ్యవస్థను విస్తరిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 32 వేల మందికి పైగా విద్యార్థులకు స్మార్ట్ కిచెన్లలో తయారైన పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, ఈ వ్యవస్థను మరింత విస్తరించి ప్రతిరోజూ లక్ష మంది విద్యార్థులకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ల ద్వారా భోజనం అందించే బృహత్తర కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక సాంకేతికత, పటిష్టమైన నిర్వహణ, నాణ్యత ప్రమాణాలతో ఈ కార్యక్రమం రాష్ట్రానికే కాక దేశానికీ ఆదర్శంగా నిలుస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. పులివెందుల మండలంలో స్మార్ట్ కిచెన్ ప్రారంభించిన పది రోజులు పూర్తయిందని.. సంతృప్తి కరంగా మధ్యాహ్న భోజనం అందివ్వడం జరుగుతోందన్నారు. ప్రతిరోజూ సుమారు నాలుగు వేల మంది విద్యార్థులకు భోజనం సిద్ధం చేసి సమయానికి అందిస్తున్నామని, వడ్డించే సమయానికి ఆహారం వేడిగా, రుచికరంగా, నాణ్యంగా ఉంటుందో లేదో తెలుసుకునేందుకు తానే స్వయంగా పాఠశాలలను సందర్శించి పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఆహార నాణ్యత, రుచి, ఉష్ణోగ్రత, సమయపాలన, రవాణా విధానం వంటి అంశాలను నిరంతరం పరిశీలిస్తున్నామన్నారు. స్మార్ట్ కిచెన్ వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, భోజనం చేసిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ప్రతిరోజూ సాయంత్రం సందేశం పంపించి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల నుంచి వచ్చే సూచనలు, అభిప్రాయాలను విశ్లేషించి అవసరమైన మార్పులు, మెరుగుదలలు చేపడుతున్నట్లు చెప్పారు. స్మార్ట్ కిచెన్లలో మహిళా సంఘాల సభ్యులు, కిచెన్ మేనేజర్లు, వంట నిర్వాహకులు, ఆహారాన్ని రవాణా చేసే వాహనాల డ్రైవర్లు, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్, విద్యార్థులకు ఇంటి భోజనం మాదిరిగా రుచికరమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందేలా అత్యంత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. మహిళా సంఘాల సమర్థ నిర్వహణ వల్లే స్మార్ట్ కిచెన్ వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతోందని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనతో పాటు బూట్లు, దుస్తులు, పాఠ్యపుస్తకాలు, ఇతర సౌకర్యాలు ఇప్పటికే ప్రభుత్వం అందిస్తోందని, ఇప్పుడు స్మార్ట్ కిచెన్ల ద్వారా రుచికరమైన, పౌష్టికాహారంతో కూడిన పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

పులివెందులలో జెడ్పి బాలుర హై స్కూల్లో స్మార్ట్ కిచెన్ భవనాల నిర్మాణం, ఆకర్షణీయమైన గోడ చిత్రాలు, ప్రదర్శన బోర్డులు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించిన అనంతరం బాలికల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న తీరును, వంట నిర్వాహకులు పాటిస్తున్న పరిశుభ్రత ప్రమాణాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, అన్నం, కూరలు, ఇతర ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించారు.

విద్యార్థులతో మమేకమై "భోజనం ఎలా ఉంది? రుచిగా ఉందా? పరిశుభ్రంగా అందుతున్నదా?" అని అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. దీనికి స్పందించిన విద్యార్థులు, "భోజనం చాలా రుచిగా ఉంది. గతంలో కంటే ఇప్పుడు మరింత నాణ్యంగా, పరిశుభ్రంగా అందుతోంది" అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ తనూజ, డీఈవో శంశుద్దీన్, ఎస్ఎస్ఏ పివో అనురాధా, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, పీఆర్ ఎస్ఈ మద్దన్న, ఏపీ సీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, కిచెన్ మేనేజర్లు, ఫుడ్ ట్రక్ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డోర్ టూ డోర్ బియ్యం పంపిణీ చేయాలి

**ఈకేవైసీ పూర్తి చేయాలని అధికారుల ఆదేశం**



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 22)**
మండల పరిధిలోని చౌకధరల దుకాణాల డీలర్లకు తహసీల్దార్ మల్లిఖార్జున నాయుడు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జులై 26 నుంచి 31వ తేదీ వరకు ఆగస్టు నెలకు సంబంధించిన 65 సంవత్సరాలు పైబడిన రేషన్ కార్డుదారులకు డోర్ టూ డోర్ విధానంలో బియ్యం పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. అలాగే, ఆగస్టు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మిగిలిన రేషన్ కార్డుదారులకు బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇంకా అనేక మంది కుటుంబ సభ్యులు ఈకేవైసీ పూర్తి చేయించుకోలేదని, వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని అధికారులు సూచించారు. లేనిపక్షంలో వారి పేర్లు రేషన్ కార్డుల నుంచి తొలగించబడే అవకాశం ఉందని, తద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు వారికి అందకపోవచ్చని ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, తహసీల్దార్ మల్లికార్జున నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మల్లికార్జున నాయుడు, ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## 450వ సామర్థ్య వృద్ధి, నైపుణ్యాభివృద్ధి

**శిక్షణ కార్యక్రమం విజయవంతం**





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 22)**
స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో, నాలెడ్జ్ పార్ట్‌నర్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సహకారంతో 450వ సామర్థ్యం, నైపుణ్యం పై కార్యక్రమం కనిగిరి మున్సిపాలిటీలో వార్డ్ సెక్రటరీలు, మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్ కె నయాబ్ రసూల్, ఎస్ రవణమ్మ ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన పట్టణాల నిర్మాణంలో వార్డ్ సెక్రటరీలు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ కీలక పాత్ర పోషించాలని, ప్రతి ఇంటిలో తడి–పొడి వ్యర్థాల వేరు చేయడం, ఇంటి వద్దే కంపోస్టింగ్‌ను ప్రోత్సహించడం, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో చెత్త ను డి సంపదను ఎలా తయారు చేయాలో మూడు సూత్రాలను తెలియచేశారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, మూలంలోనే వ్యర్థాల వర్గీకరణ, ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాల అమలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఏఐఐఎల్ఎస్జీ వనరుల వ్యక్తులు వివిధ ప్రదర్శనలు, చర్చలు , కార్యాచరణ ఉదాహరణల ద్వారా శిక్షణ అందిస్తూ, ప్రతి వార్డు స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన కార్యాచరణ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ సెక్రటరీలు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ శిక్షణలో పొందిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వ్యర్థాల వర్గీకరణ, ఇంటి వద్దే కంపోస్టింగ్, కేంద్రాల వినియోగం, ప్రవర్తనా మార్పు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ 450వ శిక్షణ కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఏఐఐఎల్ఎస్జీ సంయుక్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో సామర్థ్య వృద్ధిని బలోపేతం చేస్తూ, సుస్థిర ఘన వ్యర్థాల నిర్వహణ లక్ష్యాల సాధనలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం

**ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు**
**పేకాట ఆడుతున్న స్థావరం పై కందుకూరు రూరల్ పోలీసుల దాడి**
**14 మంది అరెస్ట్, రూ.1,02,000 నగదు స్వాధీనం**



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 22)**
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామ పరిధిలోని పొలాలలో పేకాట కోతముక్క ఆడుతున్న స్థావరం పై కందుకూరు రూరల్ ఎస్ఐ బాలకృష్ణ, వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.1,02,000 నగదు, 14 మొబైల్ ఫోన్లు మరియు 10 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కందుకూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసినారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూద క్రీడలు, కోడి పందాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

## కోమన్నూతల అరటికి ప్రపంచ మార్కెట్లో మరింత గుర్తింపు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**ఆధునిక సాగు, శాస్త్రీయ యాజమాన్యం, ఎఫ్‌పీఓల బలోపేతంతో రైతులు ముందుకు సాగాలి**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 22)**
కోమన్నూతల అరటి సాగు నాణ్యత, ఉత్పత్తి, మార్కెటింగ్ పరంగా దేశానికే కాకుండా ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలిచేలా రైతులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి లింగాల మండలం కోమన్నూతల గ్రామాన్ని సందర్శించి, అక్కడ విస్తారంగా సాగవుతున్న అరటి తోటలను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంట సాగు, దిగుబడులు, మార్కెటింగ్, ఎగుమతి అవకాశాలు, ఎదురవుతున్న సవాళ్లపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలోనే విశిష్ట గుర్తింపు పొందిన కోమన్నూతల అరటి పంట జిల్లాకు గర్వకారణమని అన్నారు. ఉద్యాన పంటల అభివృద్ధిలో ఈ గ్రామం ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని, జిల్లాతో పాటు రాష్ట్ర స్థూల విలువ ఆధారిత ఉత్పత్తి (జీవీఏ)లో అరటి సాగు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. లింగాల మండలంలోని కోమన్నూతల గ్రామంలో సుమారు 1,800 మంది రైతులు 3,600 ఎకరాల్లో అరటి సాగు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ పండే అరటికి దేశీయ మార్కెట్‌తో పాటు విదేశీ మార్కెట్లలో కూడా మంచి ఆదరణ ఉందని, ఆ అవకాశాలను మరింత విస్తరించే దిశగా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అరటి పంటకు విలువ ఆధారిత ఉత్పత్తులు, శీతల గిడ్డంగులు, నాణ్యమైన ప్యాకేజింగ్, రవాణా, మార్కెటింగ్ సదుపాయాలు మరింత మెరుగుపడితే రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని చెప్పారు. రైతులకు మార్కెట్ ధోరణులు, నాణ్యత ప్రమాణాలు, ఎగుమతి విధానాలపై నిరంతరం అవగాహన కల్పించాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. పంట సాగులో శాస్త్రీయ యాజమాన్యాన్ని పాటించడం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య పోషక నిర్వహణ, అవసరానికి అనుగుణంగా పురుగుమందుల వినియోగం, పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. సూక్ష్మ నీటి పారుదల పద్ధతులను విస్తృతంగా అమలు చేయడం ద్వారా నీటి వినియోగం తగ్గి దిగుబడులు పెరుగుతాయని వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు విధానాలను రైతులు అలవర్చుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గి, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు వ్యక్తిగతంగా పంటను విక్రయించే విధానానికి బదులుగా సంఘటితంగా పనిచేస్తే మార్కెట్లో మరింత బలమైన స్థానం సాధించగలరని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా "రైతు ఉత్పత్తి_దారుల సంస్థలు" (ఎఫ్‌పీఓలు)లో సభ్యులుగా చేరి సమిష్టిగా వ్యవహరించాలని సూచించారు. ఎఫ్‌పీఓల ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తక్కువ ధరలకు సమకూర్చుకోవడంతో పాటు, పంటను ఒకే వేదికపై పెద్ద మొత్తంలో విక్రయించే అవకాశం లభిస్తుందని తెలిపారు. దీంతో మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి, రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ప్రస్తుతం దేశంలోనే అత్యంత విజయవంతంగా కొనసాగుతున్న మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్‌కు చెందిన "సహ్యాద్రి ఫార్మ్స్ ఎఫ్‌పీఓ" రైతుల సంఘటిత శక్తికి గొప్ప నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు. వేలాది మంది రైతులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన సహ్యాద్రి ఎఫ్‌పీఓ, నాణ్యమైన ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేస్తూ రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచిందని తెలిపారు. కోమన్నూతల అరటి రైతులు కూడా అదే తరహాలో సంఘటితంగా ముందుకు వచ్చి బలమైన ఎఫ్‌పీఓలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎఫ్‌పీఓల ద్వారా పంట మార్కెటింగ్, శాస్త్రీయ గ్రేడింగ్, నాణ్యమైన ప్యాకేజింగ్, శీతల నిల్వ సదుపాయాల వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో ప్రత్యక్ష అనుసంధానం వంటి అంశాల్లో పురోగతి సాధించవచ్చని వివరించారు. ఈ విధంగా రైతులు ఉత్పత్తిదారులుగానే కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదిగి, కోమన్నూతల అరటికి ప్రపంచ మార్కెట్లో మరింత ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి హరిప్రసాద్, ఉద్యానశాఖ సహాయ సంచాలకుడు రవిచంద్ర, ఎపిఎంఐపీ, సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన కలెక్టర్ పి రాజాబాబు







(షణ్ముఖ వెలుగు, దర్శి, జులై 22)

బుధవారం జిల్లా కలెక్టర్ పి రాజబాబు దొనకొండ మండల పరిషత్ కార్యాలయంలో రైతుల నుండి అర్జీలను స్వీకరించి సదరు అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి త్వరితగతిని పరిష్కరించవలసిందిగా సూచించారు. అనంతరం హాజరైన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ దొనకొండ పర్యటనకు సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్ పనులు, చెక్ డాములు, చెరువులలో పూడికతీత పనులు, గ్రామీణ నీటి సరఫరా తదితర అంశములకు సంబంధించి సమీక్షించారు. మండల అభివృద్ధి అధికారి, మండల రెవెన్యూ అధికారి సంయుక్తంగా చర్చించి భూముల రీ-వెరిఫికేషన్ ను పూర్తి చేయాలన్నారు. ప్రజలలో అసహనం పోయేలా పని చేయాలన్నారు. త్రాగునీటి సరఫరా పై అధికారులతో సమీక్షించారు. జల ధార- జల హారతి పనులపై వివరాలు సేకరించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. పరిశ్రమలకు అవసరమయ్యే నీటిని అందించే విధంగా తగు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రతినిధి లక్ష్మి, సంబంధిత జిల్లా అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండలో టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం 27 నుంచి ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు,వినుకొండ, జులై 22): వినుకొండలోని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే, జీవీ ఆంజనేయులు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే కార్యాచరణ, రానున్న పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీ నుంచి 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగానిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి గత రెండేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి కార్యక్రమాన్ని 'మై టీడీపీ' యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, పార్టీ కార్యక్రమాల విజయవంతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఇంటింటికీ చేర్చాలని సూచించారు.అనంతరం పలు కీలక తీర్మానాలను ఆమోదించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపించారు.ఈ సమావేశంలో జీడీసీసీబి చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు, పరిశీలకులు వక్కలగడ్డ మల్లికార్జున, వినుకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల టీడీపీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)




చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తక్షణమే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణ పురంలో బుధవారం ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ 2023 లో మహిళా రిజర్వేషన్ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించిందని తెలిపారు. దాన్ని అమలు చేయకుండా జనగణన, డిలిమిటేషన్ తో లింకు పెట్టడం, అవి పూర్తయితేనే మహిళా రిజర్వేషన్ అమల్లోకి వస్తుందని కేంద్రం వాదించటం మహిళలను మోసం చేయటమేనని ఆమె అన్నారు. మహిళల ఓట్లు రాబట్టుకునే దుర్బుద్ధితోనే గత ఎన్నికలకు ముందుగా ప్రభుత్వం పార్లమెంటులో హడావిడిగా ఈ చట్టం చేసిందన్నారు. కావాలనే మహిళా రిజర్వేషన్ల అమలుకు జనగణనను ప్రభుత్వం లింకు చేసిందని, చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగటం ఇష్టం లేక అలా వ్యవహరించిందని ఆమె విమర్శించారు. ఎన్నికల అనంతరం నేడు ఇటువంటి అడ్డగోలు వాదనలు ముందుకు తెచ్చిందన్నారు. మహిళలకు చట్టసభల్లో పోటీ చేసే హక్కును దూరం చేయటానికి ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 నుండి చట్టాన్ని సక్రమంగా అమలు చేసినట్లయితే 33% పార్లమెంట్లో, ఇటీవల జరిగిన రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం ఉండేదని అని అన్నారు. నేడు కేవలం 14 శాతం లోపు మాత్రమే కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రపంచంలో భారతదేశం 151 స్థానంలో ఉండటం అంటే గొప్ప ప్రజాస్వామ్య దేశం అని చెప్పుకునే మన దేశానికి అవమానకరమని అన్నారు. దశాబ్దాలుగా మహిళలు, మహిళా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు చేసిన ఉద్యమాల ఫలితంగా వచ్చిన ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఆలస్యం చేయటం అంటే మహిళా చైతన్యాన్ని, మహిళా సాధికారతను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అడ్డుకోవడమేనని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్లు డీలిమిటేషన్ తో ముడి పెట్టకుండా నేడు జరుగు పార్లమెంట్ సమావేశాల్లో చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి పార్టీలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీ మహిళా రిజర్వేషన్ పట్ల తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. ఎటువంటి షరతులు లేకుండా ఈ బిల్లు అమలుకు చిత్తశుద్ధితో కూటమి పార్టీలు మద్దతు పలకాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు పార్లమెంట్లో సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు ఐద్వా తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు సమానత్వాన్ని కల్పించే విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గంగా ఉందని ఆమె అన్నారు. చట్టసభలో 33% రిజర్వేషన్లు సాధన కోసం ఉద్యమించాలని ఆమె మహిళా లోకానికి విజ్ఞప్తి చేశారు. ఐద్వా సీనియర్ నాయకురాలు వై ఆంజనీదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు బి రంగమ్మ, జి కళ్యాణి, పి లక్ష్మి, కె పద్మ, సిహెచ్ రాధా రాణి, కె కోటేశ్వరమ్మ, కె ఈశ్వరమ్మ, కె సంధ్య, ఎ అనిత, కె అరుణ, టి కాత్యాయని, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన డాక్టర్ దాసరి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 22)



బుధవారం సాయంత్రం ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ గ్రామస్తులతో కలసి పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావును మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉప్పుటూరులో రోగుల సంఖ్య బాగా పెరిగిందని, రోజుకి సగటున 30 మంది కన్నా ఎక్కువ రోగులు, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, బాపట్ల, చీరాల వంటి సుదూర ప్రాంతాల నుండి వస్తున్నారని, వారందరికీ ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు త్వరితగతిన హాస్పిటల్ నిర్మాణం చేపట్టాలని, ఆస్పత్రికి ల్యాబ్ సౌకర్యం కూడా అందించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు స్పందిస్తూ వెను వెంటనే ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాల నూతన భవన్ నిర్మాణాన్ని చేపట్టాలని కాంట్రాక్టర్కు ఫోన్ చేసి చెప్పారు. అనంతరం పర్చూరు మండలానికి మంచి హోమియో వైద్యుడు దొరికాడని, నిబద్ధతతో కూడిన ఆయన సేవలను గూర్చిన వార్తలు తనకు వస్తూనే ఉన్నాయని, రోగులకు సేవలు అందించాలనే ఆసక్తితో పలుమార్లు నన్ను కలిసారని గ్రామస్తులు ముందు ఆయన చేయి తట్టి అభినందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ త్వరితగతిన భవన నిర్మాణం చేపట్టి తమకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు గ్రామస్తులు మువ్వ ఆంజనేయులు, పాలేరు సుబ్బయ్య, పాలేరు శ్రీనివాసరావు, పాలేరు గోపి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ విస్తృతస్థాయి సమావేశం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు బుధవారం ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు నియోకజవర్గ పరిధిలో రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అన్ని స్థానాల్లో విజయం, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ఈ నెల 27 నుండి 45 రోజులు చేపట్టివల్సిన 2 ఏళ్ళ పాలన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తదితర అంశాల పై చర్చించడం జరిగినది. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులు శివప్రసాద్, క్లస్టర్ ఇంచార్జిలు, నగర, మండల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపూడి మండలంలో ఖాళీ అయిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

### కొండేపి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో సుశీల దేవి

(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 22)

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు సమగ్ర శిశు అభివృద్ధి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కొండేపి నియోజకవర్గం పరిధిలోని మర్రిపూడి మండలంలో అంగన్వాడి కార్యకర్త, ఆయా పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని కొండేపి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సుశీలదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మర్రిపూడి మండలంలోని కూచిపూడి, అంకేపల్లె గ్రామపంచాయతీలో అంగన్వాడీ కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా గుండ్ల ఎస్సీ, సముద్రం శివరాయనపేట ఎస్సీ, నరసరాజు పాలెం ఓసి ఆయా పోస్టులు ఖాళీ అయినందున అర్హత కలిగిన ఆయా పోస్టులకు సంబంధించి కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారుల ఆదేశాల మేరకు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ కోరారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి తిరుణాల ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 22)

వినుకొండ పట్టణంలో ఈ నెల 25న జరగనున్న శ్రీ రామలింగేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. కొండ కింద నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, మార్గమధ్యంలో మరియు కొండపైన జరుగుతున్న వివిధ అభివృద్ధి, నిర్వహణ పనులను ఆయన తనిఖీ చేశారు. జీవీ మాట్లాడుతూ కొండపైకి భక్తులను చేరవేసేందుకు నాణ్యమైన, ఫిట్‌నెస్ ఉన్న ఆర్టీసీ బస్సులను మాత్రమే నడపాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని, తిరుణాలను జయప్రదం చేయాలని జీవీ పిలుపునిచ్చారు. అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో శాస్త్రోక్తంగా హనుమద్ హోమం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 22)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం క్షేత్ర పాలకుడు శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు భక్త జన నయనానందకరంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు నిర్వహించిన హనుమద్ హోమం పూర్ణాహుతి కార్యక్రమంతో పాటు సాయంత్రం నిర్వహించిన విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలాదేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్, ఆలూరు కుమార ఆత్రేయ, తదితరులు పర్యవేక్షించారు. అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 6 గంటలకు ములుకుట్ల సుబ్రహ్మణ్య శర్మ చే సుందర కాండ పారాయణ జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన పొదిలి మండల నేతలు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 21)**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యంలో పలువురు మండల, పట్టణ వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ వారందరిని ఆప్యాయంగా పలుకరించి వారి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు మండలంలో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కష్టపడి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వి సాయి రాజేశ్వరరావు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీను, గొలమారి చెన్నారెడ్డి, షేక్ నూర్జహాన్ బేగం, షేక్ మస్తాన్‌వలి, మందగిరి వెంకటేష్ యాదవ్, మెట్టు వెంకటరెడ్డి, తాతా సత్యం, ఏలూరి సంజీవరెడ్డి, మోరా శంకర్‌రెడ్డి, మోరా అరుణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.




## మేదరమెట్ల ఫ్లైఓవర్ పై ఘోర ప్రమాదం
## విద్యార్థి మృతి
## మరో యువకుడికి తీవ్ర గాయాలు




**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, జులై 22)**
మేదరమెట్ల ఫ్లైఓవర్‌పై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరానికి చెందిన వల్లపు ప్రదీప్ (25), విజయవాడకు చెందిన మాచర్ల భార్గవ్ (24) ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా లారీని బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రదీప్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా, భార్గవ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. మృతుడు, క్షతగాత్రుడు ఇద్దరూ గుంటూరులో ఫిజియోథెరపీ చదువుతున్న విద్యార్థులని బంధువులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిజాయితీ చాటుకున్న వ్యాపారి అభినందించిన సీఐ




**(షణ్ముఖ వెలుగు, చీరాల, జులై 22)**
ఆర్టీసీ బస్సులో మహిళ మరిచిపోయిన హ్యాండ్‌బ్యాగ్‌ను నిజాయితీగా పోలీసులకు అప్పగించి చీరాలకు చెందిన బ్యాటరీ దుకాణ వ్యాపారి గౌస్ బేగ్ ఆదర్శంగా నిలిచారు. చెరుకుపల్లికి చెందిన దేవరకొండ రాధికా బస్సులో మరిచిపోయిన బ్యాగ్‌లో రూ.10,500 నగదుతో పాటు ఇతర వస్తువులు ఉన్నాయి. గౌస్ బేగ్ తన కుమారుడు మీర్జా సహాయంతో బ్యాగ్‌ను చీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సోమశేఖర్, ఎస్ఐ రాజ్యలక్ష్మికి అప్పగించారు. పాఠశాల రసీదు ఆధారంగా బాధితురాలిని గుర్తించిన పోలీసులు బ్యాగ్‌ను యథాతథంగా ఆమెకు అందజేశారు. గౌస్ బేగ్ నిజాయితీని సీఐ సోమశేఖర్ అభినందించగా, బాధితురాలి కుటుంబ సభ్యులు వ్యాపారితో పాటు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా దొంగ అరెస్టు

## రూ.16 లక్షల విలువైన 128 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్న దర్శి పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, దర్శి, జులై 22)**



ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు దర్శి డీఎస్పీ పి బాలమురళీకృష్ణ పర్యవేక్షణలో దర్శి సర్కిల్ పోలీసులు పాత పెండింగ్ దొంగతనం కేసులను ఛేదించే క్రమంలో మరో కేసును ఛేదించి, మహిళా నిందితురాలిని అరెస్టు చేసి సుమారు 128 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు దర్శి డీఎస్పీ పి బాలమురళీకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. దర్శి పట్టణానికి చెందిన బాధితురాలు చెన్నంశెట్టి సుమలత 03-10-2025న దర్శికి చెందిన చెన్నంశెట్టి సుమలత అనే ఆమె తన పుట్టింటి నుండి త్రిపురాంతకం మీదుగా బస్సులో దర్శికి తన అత్తగారింటికి వస్తున్న సమయంలో తనతో పాటు తన కుమార్తె, లగేజీ బ్యాగులను తీసుకువచ్చింది. బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ పర్సును బట్టల బ్యాగులో ఉంచుకొని ప్రయాణించింది. దర్శిలో బస్సు దిగి ఇంటికి వెళ్లిన అనంతరం బ్యాగును పరిశీలించగా అందులో ఉండవలసిన హ్యాండ్ పర్సు కనిపించలేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు తన బంగారు ఆభరణాలు ఉన్న పర్సును అపహరించినట్లు దర్శి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయబడింది. తదుపరి ఈ కేసు దర్యాప్తును దర్శి సీఐ వై రామారావు చేపట్టి బుధవారం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అద్దంకి రోడ్డులోని సంస్కృతి స్కూల్ సమీపంలో సాతుపాటి కుమారి ని అదుపులోకి తీసుకొని విచారించగా, తానే ఈ దొంగతనం చేసినట్లు అంగీకరించింది. ఆమె వద్ద నుండి ఈ కేసులో అపహరించబడిన మొత్తం 128 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బంగారు సాదా నెక్లెస్ 17 గ్రాములు, బంగారు చైను, లాకెట్ 20 గ్రాములు, బంగారు పెద్ద చెవి కమ్మలు (1 జత) 18 గ్రాములు, బంగారు చెంపసవరాలు 2 జతలు 20 గ్రాములు, బంగారు చిన్న చెవి కమ్మలు (2 జతలు) 6 గ్రాములు,
బంగారు గాజులు (3) 47 గ్రాములు కలిపి 128 గ్రాములు. అరెస్టు చేసిన నిందితురాలు సాతుపాటి కుమారి పై గతంలో కూడా పలు దొంగతనం కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిందితురాలిని దర్శి న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు డీఎస్పీ పి బాలమురళీకృష్ణ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన సీసీఎస్ సీఐ కమలాకర్, దర్శి సీఐ వై రామారావు, దర్శి ఎస్ఐ ఏడుకొండలు, కేసు దర్యాప్తులో పాల్గొన్న ఇతర పోలీసు సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

# సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు వివరించాలి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 21)**
ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించే ఇంటింటికి తెలుగుదేశం పార్టీ తిరిగే కార్యక్రమంలో నాయకులు కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు వివరించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మార్కాపురం పట్టణ, మార్కాపురం మండల, తర్లుపాడు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 27వ తేదీ నుండి జరగనున్న కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో సాధించిన సంక్షేమం, అభివృద్ధి పై నిర్వహించవలసిన ఇంటింటి ప్రచారాన్ని ఏ విధంగా నిర్వహించాలి, ఏ రకంగా సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలి అని ముఖ్య నాయకులకు కొన్ని సూచనలు చేశారు. ఈ సమావేశంలో మార్కాపురం పట్టణ, మార్కాపురం మండల, తర్లుపాడు మండలాల ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.



## వేరుశనగ పంటను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యలు సూచించాలి



**(షణ్ముఖ వెలుగు, చీరాల, జులై 22)**
పిట్టువారిపాలెం, గవినివారిపాలెం, బుర్లవారిపాలెం పంచాయతీల్లో సాగు చేసిన వేరుశనగ పంటలో గుర్తుతెలియని సమస్యతో మొక్కలు ఎండిపోతుండటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కల వేర్లు ఎర్రగా మారి, ఆకుల చివరలు ఎండిపోయి మొత్తం మొక్క చనిపోతుండటంతో దిగుబడి దెబ్బతింటుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించి, సమస్యకు కారణాలు గుర్తించి సస్యరక్షణ చర్యలు సూచించాలని చీరాల వైఎస్సార్ రైతు విభాగం అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవసహాయం, గండూరి వెంకట్రావు, తదితర రైతులు పాల్గొన్నారు.

## చీరాలకు రెండు కొత్త పారిశుధ్య ట్రాక్టర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య




**(షణ్ముఖ వెలుగు, చీరాల, జులై 22)**
మున్సిపాలిటీలో పారిశుధ్య సేవలను మెరుగుపరిచేందుకు నూతనంగా కేటాయించిన రెండు పారిశుధ్య ట్రాక్టర్లను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని చెత్తరహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొత్త ట్రాక్టర్లతో ఇంటింటికీ చెత్త సేకరణ మరింత సమర్థవంతంగా సాగి, వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ జోసెఫ్ డేనియల్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మీంచాలా సాంబశివరావు, మాజీ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దోగుబత్తి వెంకట సురేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఆర్ఎఫ్ రమేష్, సిద్ధి బుజ్జేశ్వరరావు, అధికారులు, కూటమి నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షంషేర్ ఆలీ బేగ్




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 21)**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షంషేర్ అలీ బేగ్, మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ సలీమ్, మార్కెట్ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలు, రాబోయే కార్యక్రమాల పై చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.